బొమ్మలు, హెయిర్ ఆయిల్సు, సీరాలు, స్నో వగైరాలకు
అన్ని రకాల గాజుసీసాలు చుబ్బుగుగా తైలములకు
'పవ' సీసాలు
చౌకయిన ధరలకు దొరుకును
ది జనరల్ యేజన్సీస్,
61, నిల్వర్ జూబిలీ పార్కు రోడ్, — బెంగుళూరు సిటీ
Agents for — SRI DURGA GLASS WORKS,
(Mysore State & Nizams Dominions)

Reg No. 1118. విడివత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

315898

Founder : K. NAGESWARA RAO

Vol. 30 ANDHRA PATRIKA, MADRAS WEDNESDAY 1-3-1944 No. 278

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్నాబజార్, పి టి మద్రాసు.

ప్రభుత్వానికి కొంచెమైనా ఇంగితజ్ఞానం వుండాలి

—సర్ చంద్రవర్కర్

అధికారవాదం పేలవంగా ఉందని ముస్లింనాయకుని విమర్శ

'స్కావును విడనాడకుడు'

నాజీసేనలకు హిట్లరు ఉత్తరువులు

జర్మనుల ప్రతిఘటన నానాటికి అధికమగుచున్నది

మాస్కో, ఫిబ్రవరి 28 -

"ఇంకెంతో ప్రాణములుండువరకు స్కావునగరమును విడనాడకూడదని" నాజీసేనలనుద్బోధించుచు హిట్లరు ఒక ప్రత్యేకపు టుత్తరువును పంపెను. ఈ ఉత్తరువు స్కావు నగరమునందలి జర్మను సేనలకు చదివి వినిపింపబడెను. ఈ ప్రాంతమునందలి నాజీసేనాని నాయకులకుకూడ హిట్లరు ఇట్టి ప్రత్యేకపు టుత్తరువు పంపెను.

రెండువైపులనుండి ఉపద్రవము

జెనరలు గోవరావు నాయకత్వమున స్కావుకు ఉత్తరపు వైపునుండియూ, తూర్పువైపునుండియు కొన్ని రష్యాసైనిక దళములు దాడిచేయ చిచ్చుచున్నవి. పశ్చిమరష్యానుండి స్కావుకుపోవు రైలు మార్గమున స్కావుకు 15 మైళ్లు దూరమున యున్న కరమిషిపో అను ప్రధాన రైల్వే స్టేషను ఈ సేనల వశమైనదని ప్రకటింపబడినది. టొగోపిసో స్థావరమునిచ్చి అను మరి రెండు ముఖ్యమగు రైల్వేస్టేషనులు కూడ రష్యనులవశమైనవి. పోర్కావు పతనం అనంతరం రెండుదినములలో రష్యాసేనలు 30 మైళ్లు ముందుకు నడచినట్లు ఈ విజయములవల్ల స్పష్టమగుచున్నది. ఈ ప్రాంతంలో మిత్తిమీద జేటియుద్ధంలో 470 జర్మనీయులు సోవియటు సేనల వశమైనట్లు అధికారప్రకటన తెలుపుచున్నది. ఈ రంగంలో జరిగిన యుద్ధంలో 700 మంది జర్మను సైనికులు హతులైరి.

నూరుమైళ్ల ముఖమున స్కావునగరపు దక్షిణద్వారమునుండి జెనరలు పోపోవు సేనలు క్వీతిగతిని ముందుకు నడచుచున్నవి. కొన్ని ప్రాంతాలలో ఈ సేనలు లట్వియా సరిహద్దులకు 40 మైళ్లదూరములో నున్నవి.

మాస్కోనగరానికి రైలుమార్గమున లట్వియా సరిహద్దులకు 31 మైళ్లదూరములో యున్న యులిస్టా అను ప్రధాన రైల్వేజంక్షనుపై రష్యను సిరంసులు అగ్నివర్షము కురిపించుచున్నవి. ఉత్తరమునుండి దాడి వచ్చుచున్న సేనల కన్న దక్షిణమునుండి వచ్చుచున్న ఈ సేనలవల్లనే స్కావునగరమునకు మరింత ఉపద్రవకరస్థితి ఏర్పడినదని చెప్పరాదు. జెనరలు పోపోవు సేనలు రోడ్లను, బ్రిడ్జీలను స్వాధీనపరచుచు శత్రుసేనలకు సప్లయిలు చేరకుండునట్లు చేయుచున్నవి.

జర్మను ప్రతిఘటన

సోవియటు సేనలు స్కావునగరమును సమీపించు కొలది జర్మనుసేనల ప్రతిఘటన మరింత తీవ్రమగుచున్నది. కాని నగర సంరక్షణకై త్రోత్తేసేనలను తెచ్చుకొనుటకు జర్మనులకు అవకాశము కలుగకున్నది కావున చేల గనులతో సోవియటు సేనల పురోగమనాన్ని అడ్డగించ వీరు సర్వవిధముల ప్రయత్నించుచున్నారు. సోవియటు సేనల పురోగమనానికి రోడ్లకును వీధులకును చేలగనులు అడ్డంగా తోడ్పడుచున్నవి.

ఇతర రంగాలు

క్రిమియాలో ప్రాంతాన నిన్నటిదిన మంతయు భీకరమగు యుద్ధము జరిగినట్లు జర్మనుప్రకటన తెలుపుచున్నది.

నీపరు వలయు ప్రాంతమున జెనరలు మాలినోవస్కీగారు అధ్యక్షులవారుండి దక్షిణపు రష్యన్ భర్యలు ప్రత్యుత్తరమును మరల పాడి ప్రారంభించిరి. ఈ సేనలు 30 మైళ్లు ముందుకు నడిచినవనియు, ప్రస్తుతం భర్యనుకు 60 మైళ్లదూరమున నున్నవనియు యుద్ధ సంప్రదాయమునుండి తప్పిన వార్తలవల్ల తెలియుచున్నది.

యుద్ధరంగంలో లట్వియా ప్రాంతమున జర్మనులు పట్టుదలతో జరిపిన తీవ్ర దాడులను రష్యనులు ఓడగొట్టిరి. జెనరలు వాటుటిను సేనలు కష్టపడి సమీపించుచున్నవి. యుద్ధము ప్రారంభమైన మొదట సోవియటు సేనలు కష్టపడి ఇంతవరకు సమీపించగా ఎన్నడును చేయియుండలేదు.

తిరుగుదాడిసలుప జర్మను సన్నాహాలు

ఇటలీలో యుద్ధ కార్యాలకు అవరోధం

ఉత్తరఆఫ్రికా కేంద్రం, ఫిబ్రవరి 28:—

అంకియో ప్రాంతాన మూడవపర్యాయం తిరుగుదాడి సలుప జర్మనుసేనానులు సైనిక పుస్తకాన్నిర్మాణ కార్యం సాగించుచున్నారు. ఈప్రదేశంలో ఒకటిన్నరలక్ష జర్మనుసేన యున్నది. ఇంతవరకు జరిగిన రెండు యుద్ధములలో జర్మనుసేనలకు అధికమగు నష్టము కలుగుటచేతను- మిత్రమానాలు సలుపుచున్న దాడులవల్ల జర్మనుసప్లయి ఏర్పాటులు విచ్ఛిన్నమగుటవల్లను- ప్రతికూలవాతావరణ పరిస్థితులవల్లను ఈ పునర్నిర్మాణ ప్రయత్నములు శత్రువులు తలచినంత చురుకుగ కొనసాగుటలేదు. నిన్నటి దినం ఈ ప్రాంతాన విమానయుద్ధం జరిగినదనియు- మిత్రమానాలు శత్రుమానాలకు రోం నగరం వైపుకరకు తరిమివైచినవనియు- కొన్ని మిత్రమానాలు రోము పాసరములపై బాంబులు వేసినవనియు ప్రకటింపబడినది.

బడోగ్లియో ప్రభుత్వానికి మిత్రరాజ్యపు హోదా

దక్షిణఇటలీ, ఫిబ్రవరి 28:—

ఇటలీప్రభుత్వమునకు మిత్రరాజ్యపు హోదా నొసగవలయునని బడోగ్లియో ప్రభుత్వం కోరినదని వ్యాపించినవార్త ఇచ్చట మిత్రమండలి సభ్యులందుగాని, ఇటలీ అధికారవర్గములందు కాని గ్రహింపబడలేదు. కాని ఇట్టి హోదాపొందుటయే కొందటినుండి బడోగ్లియో ప్రభుత్వపు ఆశయమైయుండెనని యూటకు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. ఇటలీ యుద్ధనౌకలు ప్రస్తుతమేపనిచేయకయున్నవనియు, ఇటలీ మిత్రరాజ్యముగ అంగీకరింపబడిన పక్షానికు యుద్ధములో ఈ యుద్ధనౌకల సహకారాగిం మకొన వీలుండునని యు కూడ బడోగ్లియో ప్రభుత్వంవారు సూచించిరనుంటిరి.

ఇటలీ కార్మికుల అసన్నద్ధత ప్రకటన

మిత్రసేనలు రోమునగరము చేరుకరకు బడోగ్లియో ప్రభుత్వమునకు తాత్కాలికసహాయ మిమ్మబడుచుండునని ఇటలీవలన వచ్చిలు గారు గావించిన ప్రకటనవల్ల అసన్నద్ధతి తెలుపుచున్న ఇటలీ కార్మికులు శనివారం నాడు పదిమిషములు పనిమానుటకు తీర్మానించిరి. తీనిర్ణయ యుద్ధకార్యములకు అవరోధం కలుగకుండుటకై శనివారం మధ్యాహ్నం అదనంగా 15 నిమిషములు పనిచేయుటకు కూడ కార్మికులు తీర్మానించుకొనిరి.

బెజవాడ రైతుసభకు రైల్వే ప్రయాణనిషేధాన్ని గురించి అసెంబ్లీలో విరామతీర్మానం

బెజవాడలో జరుగనున్న అఖిలభారత కిసాన్ సభకు వెళ్లేవారికి యం యస్. యం. రైల్వేపై టిక్కట్లు ఇవ్వకుండా మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులు గూర్చి చర్చించడానికి దేశముఖ్ గారు భారత శాసనసభలో విరామ తీర్మానమును ప్రతిపాదింపయత్నింపగా, హోం మెంబరు అభ్యంతరపెట్టెను. కాని, అధ్యక్షులు అభ్యంతరం త్రోసివేసి తీర్మానం ప్రతిపాదింప అనుమతిచ్చినారు.

పౌరహక్కులకు భంగం

సమాజశాంతి మంచిచెడ్డల మాట ఎలావున్నా బెజవాడ పోదల్చుకున్న పౌరులహక్కులకు ఇలాంటి నిషేధపు ఉత్తరువులు జారీచేసి భంగం కలుగచేస్తున్నట్లు వ్యక్తమౌతోందని ప్రతిపాదకులు దేశముఖ్ గారు తెల్పినారు.

అధికారుల అసమర్థత

ఇతర కారణాల మాట ఎలావున్నా ఇలాంటి విషయాల్లో ప్రభుత్వంవారి అసమర్థతవల్ల వాళ్లు కట్టిచేతగాని దద్దమ్మలని ప్రజలైంది సభవారు ఈ కారణంవల్ల వైనా ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం రావచ్చునని నవాబ్ జాదాలి బేగ్ ఖిల్ ఆలీఖాన్ గారన్నారు

ఇంగితజ్ఞానం వద్దా?

న్యాయశాస్త్ర మీమాంసను న్యాయస్థానంవారికి నదలివేసినా, ప్రభుత్వంవారు కొంచెమైనా ఇంగితజ్ఞానాన్ని వుపయోగించవద్దా అని సర్ విఠల్ చంద్రవర్కర్ గారు ప్రశ్నించారు

చర్చ వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:—

బెజవాడలో జరుగవలసిన అ. భా. కిసాన్ సభకు వెళ్లేవారికి ఎం. యస్. ఎం. రైల్వేపై టిక్కట్లు ఇవ్వకుండా ప్రభుత్వంవారు జారీచేసిన వుత్తర్వులనుగూర్చి చర్చించటానికి దేశముఖ్ గారు భారత అసెంబ్లీలో తెచ్చిన విరామ తీర్మానానికి అధ్యక్షులు అనుమతి నిచ్చారు.

కేంద్రప్రభుత్వంవారు రెడుగరు!

అంతకుపూర్వం జరిగిన స్వల్పచర్చలో హోం మెంబరు సర్ జోగేంద్రసింగ్ మాట్లాడుతూ అంతటి వుత్తర్వును చేస్తున్నారని భారత ప్రభుత్వంవారు జారీ చెయ్యలేదనీ, అందుకు తగియున్న మద్రాసు ప్రభుత్వంవారేమైనా అట్టి వుత్తర్వు నిచ్చిరేమో తెలియదని చెప్పారు.

ఏ ప్రత్యేకతరహాకు చెందిన వ్యక్తులు గాని రైల్లో ప్రయాణం చెయ్యకుండా భా. శ. చట్టం 85 వ నిబంధనక్రింద మద్రాసు ప్రభుత్వంవారు వుత్తర్వులు జారీచేయ అధికారం కలిగియున్నారని హోం మెంబరు తెలిపాడు.

ప్రభుత్వంవారిచ్చిన వుత్తర్వు చెయ్యటం కాత్తగాదనీ, పశ్చిమోత్తర రైల్వేపై కొన్ని తరహాల వ్యక్తులను ప్రయాణం చెయ్యకుండా పంజాబు ప్రభుత్వంవారు ముమ్మాటికీ వుత్తర్వులు జారీచేశారనీ సర్దార్ శాంతింగారన్నారు.

అధ్యక్షులు తమ నిర్ణయాన్నిస్తూ రైల్వేలు కేంద్రనియంత్రణమైనందువల్ల సదరు విరామ తీర్మాన ప్రతిపాదన చర్చనీయమని తీర్పునిచ్చారు, అందుకు అనుకూలంగా తరగోలేచినంచో వలసినన్ని కోరారు. 25 మంది తక్కువ గాకుండా సభ్యులు నిలబడ్డ మీదట తీర్మానం మధ్యాహ్నంగాని, ఇతర కార్యక్రమం ముగిసిన మీదటగాని చర్చకు రాదగ్గదని చెప్పారు.

43-42 ఓట్లతో సభవారు నిరాకరించారు

తీర్మానము పై చర్చ ప్రారంభిస్తూ జిన్నాగారు భారతి రక్షణ నిబంధనలను దుర్వినియోగం చేస్తున్నారనటానికి ఇదమిత్థం నిదర్శనమున్నారు. ఆహారసమస్యను పరిశీలించటానికి, సమాభివృద్ధి కార్యక్రమానికి సోహదార్ని స్వలాభానికి పాకిస్ సభ్యులనూ నేరం సంకల్పించబడింది. అనగా ప్రత్యేకంగా యుద్ధమత్తాల ప్రోత్సహించుటకే సమాధ్యేయాన్నిమాట. ఇల్లాంటి అన్యాయపు వుత్తర్వులు జారీచెయ్యటంవల్ల ఎన్నో ఇబ్బందులు కలుగుతాయి. కనుక కేంద్రంవారు మరల పెట్టలుగూటలు ఎల్లప్పుడూ బెజవాడ పోదలచుకున్న పౌరుల హక్కులకు ఇల్లాంటి

4 వ పేజీ చూడుడు

లియాఖత్ ఆలిఖాన్

కస్తూరిబాయి విడుదల ప్రభుత్వసంకల్పంకాదు

ఇతర నిర్బంధితుల విడుదలకై ఆమె నిత్యం భగవంతుణ్ణి ప్రార్థించింది

ఆమె హృదయము అనురాగ వ్యామోహపూరితమైనది

దేవదాస్ గాంధీగారి ప్రకటన

"నీవు ఎన్ని అద్భుతమహత్తుగల మూలికలను పెట్టినా మీ అమ్మకు వ్యాధి నివారణకాదు . ఆమె ఈ పెండు రోజులనుంచీ మందులుగాని మంచి తీర్థంగాని పుచ్చుకోనుట నిరాకరించింది. ఆమె ఇప్పుడు భగవంతుని అధీనంలో వుంది... ప్రాణం పోయేస్థితిలో వున్న మీఅమ్మకు ప్రతినాల్గుగంటలకూ, ప్రతి అరగంటలకూ ఒక ఇంజక్షను యిస్తూఉండే ఎడల ఆమె చేహాన్ని వృథాగా నొప్పించిన వాడవతాతువు" అని గాంధీజీ తనను హెచ్చరించినట్లు దేవదాస్ గాంధీగారు కస్తూరిబాయి అస్తమయం గురించి గావించిన ప్రకటనలో తెల్పినారు.

అలహాబాదు, ఫిబ్రవరి 28:—

"నా పేరను, మా తండ్రిగారి పేరను, మా తండ్రిగా నిమ్మన్న నిర్బంధ ప్రవాసపు చెరసామాన్ల, ఆచరణాధీనమవ్వాలనుగా పంపబడిన అనేక సానుభూతి లేఖలు మాకు చేరినవి. ఇందుకు కేవలము మా కృతజ్ఞతాభివందనములను పెల్లడించుటతో పరిమర్కరించవలసిన లేఖలు కావివి. ఆ లేఖలలో కొన్ని దీర్ఘరచనలుగా ఉన్నవి. అట్లయ్యును, ఆ లేఖలు వ్రాసినవారు తమ హృదయ సంతాపమును సంపూర్తిగా వెల్లడిచుట కశక్తులైరి. ఈ విధముగా వెల్లడింపబడిన దుఃఖము హృదయవిదారకమైనది. మా తల్లిగారి మరణమువల్ల విషాదగదుఃఖమును పొందిన సన్నిహితులమగు మాపను, తెగితులపను, పరస్పరానురాగ మేర్పరుచుటకు కారణమైనది. కనుక, మా తోబాటు దుఃఖితులగు తదితరులకు కూడా ఆమె అవసానం కాలవిశేషములను నేను లోకమున కెరింగింపదగినంతమేర తెరింగింపవలసియున్నాను. ఆమె అవసానకాల పవిత్ర సంస్మరణీయాంశములను నా మనస్సులో నేను నా సాంతరస్థితి నిక్షేపమువలె దాచియుంచుకొనుట అయుక్తమని నాకు తోచినది. నాకిష్టమున్న తీవ్ర దుఃఖభావమునుచేత, నాకు దైవవిధి నిర్ణయమునందే విశ్వాసము పోవుచున్నది. కాని, యీ అవిశ్వాసము తాత్కాలికమైనదని కూడా నే నెరుగుదును. కన్నతల్లిని తలుచుచు గోల్పోవుట యనగా నష్టమో, ఆ వియోగ దుఃఖబాధ నేనిప్పు డనుభవించుచున్నాను. కాని, యీ మనోవైకల్యమును క్రమంగా పర్దుబాటు చేసుకోగలనే ధైర్యమున్నది.

చిట్టచివరిదశలో ఆమె దేహస్థితి

కట్టకడపటి క్షణంవరకు ప్రాణంపోయేవరకు, ఆమెకు స్మారక మెప్పుడూ తప్పలేదు. ఆమె దేహస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నదని ఆదివారమునాడు గవర్నమెంటువారొక ప్రకటనచేసిరి. అప్పటివరకు ఆమెకు తన జబ్బు నెమ్మదించి ఆరోగ్యమేర్పడవచ్చుననే ఆశ ఇంకాఉన్నది. ఆపిసుండె నీరసించుటవల్ల, మూత్రగ్రంథులు సరిగ్గా పనిచేయక స్తంభించెను. గత కొలది దినములనుండియు దేహస్థితి ఆరీతిగా సుంకెను. ఈ దుర్లక్షణములకుతోడు, జ్వరం కూడా న్యుమోనియా, (శ్వాసకోశ శ్లేష్మ ప్రకోపము) కూడా ఏర్పడెను. రక్తోత్పత్తి 75-52 వరకు తగ్గెను. ఆట్టిస్థితిలో డాక్టరులకి లాభములేదని విరమించారు. సోమవారం సాయంకాలము నేను అచటికి చేరినప్పుడు, ఆమె ఆపేదనపడుతూఉంది. ఆ ప్రవాసంలో ఆమె సహచర ప్రవాసులు ఉపచారములు చేస్తున్నారు. ఈ ఉపచారముల వల్ల తాత్కాలికపాహ్యోపశమనం మాత్రమే ఆమెకు కలుగుతూ ఉన్నది. ఆ రాత్రి డాక్టరులు ఆశ కదులుకొన్నప్పటికీ ఆమె జీవింపగల్గెను. ఆమె యీ లోకంలో గడపిన కట్టకడపటి రాత్రి అదియే. ఆ రాత్రి యంతయును ప్రతి క్షణము, ఆమె ప్రక్కనున్న, సహచరులున్నూ, గాంధీజీయున్నూ ఆమెకు ఉపచారములు చేస్తూ, కనిపెట్టుకొని యుండిరి.

సతీ వియోగాన్ని గాంధీజీ ఎలా భరించారు?

ఈ విషాదకరమగు గాంధీజీ ఎట్లు భరించుచున్నాడోఒక్క విషయము చెప్పి ముగించెదను- ఆయన చాలా ఉప్పొంగుచున్నట్లు కన్పించుచున్నాడు. ఆయన యీరోజున ఎటువంటివాడు కాగల్గెనో దానికంతకును ఆమెయే కారకురాలు. అటువంటి కస్తూరిబాయి నేడు తనకు చేరువుకై నుండుచున్నాడు. అయినప్పటికీ ఆయన రూపకలిపిన ఆత్మనిగ్రహమును బహువాడక తప్పవేత్తకలె దుఃఖమును మింగివేయుచున్నాడు. ఆయన యిప్పుడున్న ప్రదేశ పరిసరమంతయున్నూ విచారభరితమగుచూ ఉన్నది. కాని ఆయన నిశ్చలంగా నేడు. నేను నా పోడరులు ఆయనవద్ద సెలవుతీసుకొని పంక్రవారంనాడు బయల్దేరి వచ్చుచుండగా కన్నీళ్లకు బదులుగా కొన్ని పలోక్తులు పలికి ముద్దు పెట్టెనో చెప్పెను. ఆయన ఆరోగ్యం బాగా ఉన్నట్లుగానే నాకు కన్పించింది.

—దేవదాస్ ప్రకటన

అరఖాన్ రంగంలో జపాన్‌సేనకు పరాజయం

1,500 మంది శత్రుసైనికులు హతులైరి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: బ్రిటిషు భారతీయ దళాలు అరఖాన్ రంగంలో జపాను సేనలపై గొప్ప ఓటమి విధించెను. 8000 సైనికులు గల జపానుసేన మన 14 సేనయొక్క సప్లయి మార్గాలను భేదించుటకు ప్రయత్నించినది- కాని ఆ ప్రయత్నం విఫలమై శత్రువుకే విశేషనష్టం కలిగెను. సుమారు 1500 మంది జపాను సైనికులు హతులైరి. గాయపడ్డవారిసంఖ్య యిందుకు రెండింతలుగా ఉండవచ్చును.

జంకూ గొంకూ లేనిదాడులు

మయూరాకొండ ప్రదేశమునకు తూర్పు పడమరలలోగల మన సేనలనుకలిపే మార్గమును ఛేదించే పథకంతో ఒక పెద్ద జపాను సేన డ్రాక్యోడాక్ కనుమను స్వాధీనపరచుకొనుటకు పెద్దప్రయత్నము సాగించెను. ఇంతో చిన్నదశము ఉత్తరదక్షిణ దిశలుగా వెళ్లే ప్రధానరోడును ఛేదించి అయిదవ భారతీయ సైనికదళమును చేయిపరుచుటకు తలపెట్టెను. ప్రారంభంలో జపానుసైనికులు ఎట్టి జంకూ గొంకూ లేకుండా మన శిబిరాలపై తీవ్రముగా దాడులు సాగించిరి. ఇదే సమయమున మయూరాకొండపైన తూర్పునకండికూడా జపానుసైన్యము మనసేనలపై విజృంభింపసాగెను. మన రెండు సేనలను ఓడించి, భారతదేశంలో చొరబడవలెనని ఈ వ్యూహపన్నెను.

ఈ ప్రయత్నమువల్ల వారికి ప్రారంభంలో కొంత విజయము చేకూరి ముఖ్యమగు వాక్యాడాన్ కనుమ వారివశమయ్యెను. అయితే బ్రిటిషు, ఘూర్కా, భారతీయ సైనికులు బ్రిటిషు సేనాని నాయకత్వమున అన్నిచోట్ల మిక్కిలి మొండిపట్టుతో పోరాడసాగిరి. మన సైనికులు కొద్ది ప్రదేశమైనను వదలలేదు. ముందర వైపున జపానుసైన్యం సాగించిన దాడిని మన సేనలు తిరుగ నొడైనను. మన సేనల మధ్య భాగమున కూడా సైనికులు, సుమారు, పెంబారు వైపరు, యితర పనివారు ఎవరూ యిచ్చేరీతిని కడుస్థైర్యసాహసముతో శత్రువుకు లొంగకుండా పోరాడిరి. చీలిపోయిన సేనలకు సప్లయిలు ఒకటి రెండు రోజులకు మాత్రమే యుండిన సమయములో కూడా వారు ధైర్యపడకుండా పోరాడుచూ, సప్లయిలు కావాలని వార్తలు తెలిపిరి.

మూడు వారాలకాలము మనవిమానాలు ఏకధాటిగా టాంకులను, ఫిరంగులను, సప్లయిలను ఆకాశమార్గమున మన సేనలకు చేరవేసి చారిత్రాత్మక కార్యమును సాధించెను. 21 రోజులలో మన విమానాలు 1500 టన్నుల సప్లయిలు, అందజేసెను.

బంగాళాఘాతమున మన నావలు ఉండినందువల్ల మార్గాలమీద జపాను నావికుల కన్నుండో దాడి జరుగకుండా అని ఆపగల్గెను. శత్రువు తనబలమును కోస్తాతీరమున సమీకరించి మార్గాలమీదికి వెళ్ల నుద్యోగించెను. కాని మన నావలనుండి ఫిరంగులు కాల్చుటకు ప్రారంభింపగనే శత్రుబలము చెదరిపోయెను.

చిన్‌హిల్స్ ప్రదేశమున కొద్ది మిత్ర దళసంహారణ

చిన్‌హిల్స్ ప్రదేశంలో ఫిబ్రవరి 27 వ తేదీన శత్రుసేనలు మన స్థానాలపైకి ఒక పెద్ద తెరుసుదాడి జరిపెను. కొంతసేపు తీవ్రపోరాటం జరిగిన మీదట మన వారు కొద్దిగా ఉపసంహరించవలసివచ్చెను. మధ్యమధ్య సగం స్థావరం మాత్రమే ఉండేది. ఎవరైనా ఏదైనా ప్రశ్న అడిగితే, ఆ, ఊ అన్నట్లుగా ఏ కొంచెం ప్రత్యుత్తరము లిచ్చేది. పేదా తలలూపి సంజ్ఞలు చేసేది. ఆ స్థితిలో ఉండేగా ఒక సన్నివేశం గాంధీజీ ఆమె కెంతెలు బాగా ఎరగదు? అని ప్రశ్నించింది. ఆమె ప్రక్కనుకూర్చుండి గాంధీజీ పరిచర్యలు చేస్తూ ఒక గంటసేపు కూర్చుండి, ఆమెకు ఎంతో ఉపశాంతి కలిగినట్లుండెను.

ఆమెప్రక్కను గాంధీజీ కూర్చుండి నప్పుడు, ఆయన చేతులు కొంచెం వణుకుతూ ఉండినప్పటికీ, ఆమె నుంచిన ఆ మందు వాడా తిప్పకుండ వయస్సువాడుగా త్రాగెను. అప్పుడువా గిద్దెని చూస్తే, ఒక సంవత్సరముల క్రిందట పర్ణశాలలో జరిగిన ఒక సంఘటన జ్ఞాపకమునకు వచ్చింది. అప్పుడు మా తల్లిగారు ఒ విగాహులు చెరసాలలో ఉండి వచ్చింది. ఆమె దేహారోగ్యం పూర్తిగా దెబ్బతిని శిథిలీకృతమైపోయింది. మా జనరల్ జనకులు ఒక పైలట్ స్టేషనవద్ద యుండగా మీకు మిత్రరాజకీయ ఖైదీగా ప్రయాణిస్తారు! మీ మా మీ తల్లిగా వచ్చారని ప్రశ్నించాడు. ఆ విధంగా ఇప్పుడు కూడా ఆమె కన్పించి జీర్ణించి యున్నది.

ప్రకటనలు

గుత్తి తాలూకా వెల్చుమడుగు

పుబ్బా సమాజపు గ్రామంలో వుండు ఆంధ్ర వెంకటాద్రప్ప కొమారుడు నారాయణప్ప, సర్వులకు తెలియజేయునది మేమనగా సత్రితాలూకా ఆనాథనపల్లి గ్రామం పొలంలో వుండు భూములు గుండ్రకాయలు పుట్టు మెంబిలో ఒకయిల్లు నా స్వయార్జితము ఆంధ్ర మెంబరు పెట్టిన ఆస్తి పిల్లకు మైనదు నాకుమారుడు నారాయణప్ప, క్రొగుడు మొదలుపెట్టి నా స్వయార్జితమైన ఆస్తి అన్యక్రాంతము చేయబోయుచున్నాడు. అది మేమాత్రం ఆయకమనుట నాది, విక్రయమును గాని, దానంగ్రికి హక్కు లేదు. అట్లు చేసిన అది చెల్లదేయని అందరికి తెలుపనగు మజునది. అంధ్రజ నారాయణప్ప,

అనంతపురం, 23-2-44.

నేను ది 31-8-1943 తేదిన ధర్మ

పత్రముద్రింప యివ్వబడిన ఆస్తిమైన అప్పటికి యుండుకున్న తనఖా ఋణములు తీర్మానం చేయగలందులకు, బెజవాడ తాలూకా, మహాబాధ్రా గ్రామంలోని మెరక, పల్లం, భూములు ది 31-8-44 తేదీలోపల విక్రయించుచున్నాను. వలయువారు నాతో స్వయముగా మాట్లాడుకొని విక్రయములను శీఘ్రంగా చేసుకోవలయును.

గుంజా సుబ్బారాయుడు,
పత్రం ధర్మకర్త,
28-2-44. బెజవాడ.

తెనాలి మునిసిపాలిటి

12-వ సెక్షన్ క్రింద నోటిఫికేషన్
(ప్రచురణచేయుట)
(మద్రాసు టవున్ ప్లానింగు రూల్సులోని 49 రూలుక్రింద)

ఫోర్టు సెంటుజార్జి గెజెట్టులో 1-2-44 తేదీన యీదినున నోటిఫికేషన్ గవర్నమెంటు వారిచే ప్రచురణకాబడినది.

1920 సం॥ మద్రాసు టౌనుప్లానింగు ఆక్టు (1920 సం॥ 7-వ మద్రాసు ఆక్టు) లోని 12-వ సెక్షన్‌లోని అధికారమునుబట్టి యీ దినున సదరుగారించిన స్థలములకు సంబంధించిన డ్రాఫ్టు టవున్ ప్లానింగు స్కీములను 31-12-44 తేదీలోగా తయారుచేసి ప్రచురణచేసి, ప్రొవిన్షియల్ గవర్నమెంటువారి మంజూరు నిమిత్తము పంపవలసినదిగా ఘనత వహించిన మద్రాసు గవర్నరుగారు తెనాలి మ్యునిసిపల్ కౌన్సిలువారికి వుత్తరువు చేయుచున్నారు.

(1) 2 వార్డు 14 బ్లాకులను ప్లానింగు స్కీము (ఈ బ్లాకులోని 451, 452, 458 సర్వే నెంబర్లలోని కోలువ భాగము తొలగించబడెను.)

(2) 8 వార్డు 10 బ్లాకులో ఈ దినున హద్దులలో వున్న టౌను ప్లానింగు స్కీము.

ఉత్తరము:-నారాయణ రోడ్డు యొక్క వుత్తరపు సరిహద్దు.

దక్షిణము:-మ్యునిసిపల్ లిమిట్సు.

తూర్పు:-మ్యునిసిపల్ లిమిట్సు.

పడమర:-2,9,8 నెంబర్లు గల బ్లాకులు.

(3) ఈ దినున సరిహద్దుల గల సత్యనారాయణపురం టౌను ప్లానింగు స్కీము.

ఉత్తరము:-1 వార్డు 1,4,5,6 నెంబర్ల బ్లాకులు.

తూర్పు:-రైల్వే లిమిట్సు.

దక్షిణము:-పినపాడు కాలువ.

పడమర:-1 వార్డు 9 బ్లాకు టి. యస్. నెం. 208 రూలోని డొంక.

(Sd.) H. A. KHAN,
Commissioner,
Tenali Municipality.

నర్తకి ఉగాది సంచిక

(సెప్టు 1/8 సైజు పుస్తకం)
నవ్యాంగనుంచిదైన రెండవ సంవత్సరానికి పదస్తాన్నతి పొందింది!!
వివాహవారాశీవృద్ధికి! నర్తకి ఉగాదిసంచికలో రోజు సంజరోపాయము ప్రచురించేయబడుచున్నది. ప్రకటన చేయదగినవారు 15వ తేదీ లోపుగా పంపండి.
బాహుబలి పూర్తి ప్రకటనకు రు. 12
" " " రు. 7
కేవల పూర్ణదానాదులకూర్తి,
ఎడిటర్: నర్తకి, కాకినాడ.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. 2 (2-56)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO P. B. 330, LAHORE.

కాశ్మీర్
దగ్గుల అమోఘనివారిణి

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గుణ శు॥ సప్తమి 1944 సం॥ మార్చి 1 బుధవారం

బు॥ ప రా 8-31 కృత్తి సా 5-10 వర్జ్యం లేదు.

శు॥ అష్టమి మార్చి 2 గురువారం

బు॥ అ రా 8-12 రోహిణి సా 5-24 వర్జ్యం ఉ 9-19 ల 10-56 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఫాల్గుణ॥ శు॥ సప్తమి బుధవారము

అసమర్థపు సమర్థన

బెజవాడకు అటు ముప్పయిమైళ్లూ, ఇటు ముప్పయిమైళ్లవరకూ అఖిలభారత కిసాన్ మహాసభకు వెళ్లేవారు రైళ్లలో ప్రయాణం చెయ్యరాదంటూ మద్రాసు ప్రభుత్వంవారు చేసిన ఉత్తరువు మైన కేంద్ర శాసనసభలో నిన్న శ్రీ గోవిందదేశముఖ్ గారు ప్రవేశపెట్టిన అడ్జర్నమెంటు తీర్మానం కేవలం ఒక్క వోటుతో వోడిపోయింది. పేరుకు ప్రభుత్వంవారు గెలుపొందినప్పటికీ, ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వంవారు ప్రకటించిన నిషేధపు టుత్తరువు ఎంత అప్రశస్తమైనదో, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూచేరి ప్రజల పౌర హక్కులనే పాటి గౌరవిస్తున్నాయో విశదపరిచే టందుకు ఈ తీర్మానంమైన జరిగినచర్చ చక్కగా తోడ్పడింది.

మద్రాసు ప్రభుత్వపు టుత్తరువును సమర్థిస్తూ హోం మెంబరు సర్ రెజినాల్డు మేక్స్ వెల్ గారు ఇంతటి నిస్సారమైన, స్వవచోవ్యాఘాతమైన వాదాన్ని ఇదివరకెన్నడూ చేసి వుండలేదు. కేంద్రప్రభుత్వంయొక్క నిర్వహణలో వుండే రైల్వేలపై ఇలాంటి వుత్తరువు చెయ్యటానికి రాష్ట్రప్రభుత్వాలకు అధికారం లేకపోలేదని రుజువు చెయ్యటానికి హోంమెంబరుగారెంతో శ్రమపడ్డారు. ఒకవేళ రాష్ట్రప్రభుత్వాలకు అధికారమున్నదని మేక్స్‌వెల్‌గారన్నారు. జరుగుతోన్నది 'చట్టవిరుద్ధమైనసభ' అని ప్రభుత్వంవారు భావించినట్లయితే చట్టవిరుద్ధమైన ఆ సభనే నిషేధించకూడదా? అందు కింత ద్రావిడ ప్రాణాయామ మెందుకు? పైగా, ఈ నిషేధం కేవలం సభకు హాజరుకాదలచినవారికి తప్ప ఇతరప్రయాణీకులకు వర్తించదని మేక్స్‌వెల్ గారు సమర్థించబూనారు. సభకు గాను వెళ్లదలచినవారెవ్వరో, ఇతర పనుల పైన ప్రయాణం చేసేవారెవ్వరో సరిగా నిర్ణయించడానికి రైల్వే అధికారులకు తగిన ఆధార మేమిటి? సభలకు హాజరయ్యేటందుకుగాక, ఇతరగుర్తులైన పనుల మీద బెజవాడకు పోదలచిన సాధారణ ప్రయాణీకులకు కొందరికైనా ఈ వుత్తరువు అభ్యంతరం కలిగించటానికి అవకాశం లేకపోలేదు.

ఒకవేళ, రైళ్లలో జనసమ్మర్దాన్ని ఆపటానికే ఈ వుత్తరువు పుట్టించవన్నట్లయితే, మహాసభ సమావేశకర్తలైన శ్రీ జోషీగారు మేక్స్‌వెల్‌గారికి వ్రాసిన లేఖను బట్టి ఇతరజిల్లాలనుండి రాదలచిన ప్రతినిధులు 500 మంది మాత్రమే నని నిర్ధారణ అయినప్పుడు, ఈ 500 మందివల్లనే రైలు ప్రయాణం క్రిక్కిరిసి దవుతుందనుకోవచ్చునా? ఇతర ప్రాంతాలనుంచి సభకు వచ్చే ప్రతినిధులను బెజవాడకు 30 మైళ్లవరకు ప్రయాణం చెయ్యటానికి అనుమతించి, అటు పైన రైలు దిగి ఇతర మార్గాల బెజవాడ చేరుకోవలసిందని చెప్పంటలో సబబేమైనా వున్నదా?

రైళ్లలో జనసమ్మర్దం నివారించడమే ఈ వుత్తరువుయొక్క నిర్దేశమైనట్లయితే రంగాగారి కిసాన్‌సభకూ, కమ్యూనిస్టు పార్టీవారు సమావేశపరచిన వైసభకూ సంఘర్షణ కలుగవచ్చునను అనుమానం చొప్పున రాష్ట్రప్రభుత్వంవారీ వుత్తరువును చేసివుండవచ్చునని హోంమెంబరుగారి నిషేధాన్ని సమర్థించటంలో అర్థం లేదు. రంగాగారి కిసాన్‌సభ జరగకుండా ఆటంకపరచిన స్థానిక ప్రభుత్వంవారు ఈ సభ కూడా జరగకుండ నిషేధించలేక యుండు రాష్ట్ర విధంగా చూచినప్పటికీ మద్రాసు ప్రభుత్వంవారి వుత్తరువు సమర్థనీయం కాదు. హోం మెంబరుగారి సమర్థనలో అంతకంటె సహేతుకతగాని, వివేకం గాని కనుపించదు.

ప్రభుత్వంవారు సామాన్య పౌర హక్కులను దేశరక్షణ మిషకింద ఏ విధంగా అణగదొక్కుతున్నారో మరొక తూరి రుజువు చేసేటందుకు మాత్రం ఈ చర్చ దివ్యంగా ఉపచరించింది.

రైల్వే బడ్జెటు

సప్లిమెంటరీ డిమాండ్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:—

నేటిదినం భారతశాసనసభలో రైల్వే బడ్జెటు సప్లిమెంటరీ డిమాండ్లు మొత్తము 25 కోట్ల రూపాయలు ఆమోదింపబడెను. డిస్లోకేషన్ మరమ్మతుకు 4 కోట్ల మూడు లక్షల 22 వేల రూపాయలు చేర్చవలెనని ప్రతిపాదనముపై మాత్రము కొద్దిగా చర్చ జరిగెను.

ఈ మొత్తమును డిస్లోకేషను ఫండులో చేర్చుటకు రైల్వే కన్వెన్షను అనుసరించి శాసనసభలో ప్రత్యేక తీర్మాన మామోదింపబడియుండలేదను కారణమున జమ్నాదాసు మెహతాగారు ప్రతిపాదనమును ప్రతిఘటించిరి.

యుద్ధపరిస్థితులవల్ల యంత్రముల అరుసరల హెచ్చుగా నుండుటచే 4 కోట్లరూపాయలు డిస్లోకేషను ఫండులో చేర్చుట హెచ్చుగాదని సర్ ఫ్రెడ్రిక్ జేమ్సుగారు తెల్పిరి.

డిస్లోకేషను ఫండులో తగినంత మొత్తము చేర్చుటకవరమని డా॥ బెనర్జీగారంగీకరించిరి. దీనను భారతశాసనసభలో ఒక ప్రత్యేకతీర్మానము ప్రతిపాదించి, అందు పై సభవారి అభిప్రాయము కనుగొనియుండి నట్లో బాగుండెడిదని చెప్పిరి.

సర్ కాన్జీ, సర్. యామిన్ ఖానుగారలు ప్రతిపాదనమును సమర్థించిరి. రైల్వేలను పదుపుటకు బాధ్యులను మానవుల జీవితమును విచారింపవలెనియు, ఈ సాధ్యంకోట్లకొద్దీ కార్మికులజీవితమునకై ఒకనిధి నేర్పరుపవలెనియు ఎన్. ఎస్. జోషీగారు చెప్పిరి.

బెంథాల్ ప్రత్యుత్తరము

యుద్ధ రవాణాశాఖ సభ్యులు సర్. ఎడ్వర్డు బెంథాలుగారు చర్చకు ప్రత్యుత్తరమొసంగుచు యిట్లు చెప్పిరి:-ఈ మొత్తమును డిస్లోకేషను ఫండులో చేర్చవలెనని శాసనసభవారిచే తెస్పకొనబడిన ప్రత్యేకతీర్మాన కమిటీ స్టాండింగ్ ఫైనాన్సు కమిటీలు సలహా నిచ్చియుండిరి. ఈ సలహా నంగీకరింపవలసినదని ప్రభుత్వమువారు నిశ్చయించిరి. ఆర్థికమంత్రి వివరించియుండిన 'ఇన్ జట్టిస్' కమిటీ, కాంట్రాక్టరు నిర్మించుకొనుచున్న ఈ విభాగమునకే చెలరోయుచుండబడెను. సదరు కమిటీ అంతిమ నివేదికను పరిశీలించిన తరువాత డిస్లోకేషను ఫండులో ప్రత్యేకమొత్తము నియమించుట సమంజసముగా నుండదు.'

చర్చకాను ప్రతిపాదనమును అంగీకరించిరి. అ. ప్రె.

కస్తూరిబాయి అస్తమయం - జేవదాసు ప్రకటన

1-వ పేజీ తరువాయి

ఆ రాత్రి గడిచింది. పెద్దవారు సరికి ఆమె, వకింత నీరసస్థితిలో ఉంది. కాని ప్రశాంతంగా ఉంది. సోమవారంనాడు ఆమె కింకా బ్రతుకుతానేనే ఆశ మధ్యమధ్య కలుగుచూ ఉంటే వి. కాని, మంగళవారంనాడు ఆమె నిరాశ చేసుకున్నది. మనస్సు నిశ్చింతగా నిర్మలంగా ఉంది. మాత్రిగ్రంథులు స్తంభించి రక్తములోనికి నిరు ఎక్కుచున్నప్పటికిన్నీ, ఆమెమనస్సు ఆందోళన లేకుండానేఉంది. సోమవారంనుండియు ఆమె మందుపుచ్చుకొనుట నిరాకరించింది. మంచినీళ్లుకూడా తాగడం మానివేసింది. కాని మంగళవారం మధ్యాహ్నం గంగాజలం ఒకచుక్క నోటిలో వేసినప్పుడు ఆమెనోరు తెరిచింది. అప్పుడు కొంచెంసేపు ఆమెకు ప్రాణం కొంచెం తెప్పిల్లి సేదదీరినట్లుగా ఉంది మధ్యాహ్నం 3 గంటలవేళ నాకొరకై కబురుచేసింది. "నేను వెళ్ళిపోతున్నాను." అని నాతో అప్పుడు చెప్పింది. "ఏనాటికైనా నేను వెళ్ళిపోవలసినదానినే కనక నేడే ఎందుకు పోరాదు?" అని అన్నది. ఆమె కన్నబిడ్డలలో నేనే కట్టకడపటివాడను. కడపటిబిడ్డనైన నాచేతులమీద ఆమె ఆనుకొని యీ మాటలను ఇంకను చ్రేమా మృతపూరితమైనవి నురికొన్ని మాటలను జక్కడ చిట్టును చేరియున్నవారందరి సమక్షమున నాతో అన్నది. ఆమాటలు నాతో అన్నతర్వాత, నా చేతులలోనుండి బలవంతంగా పట్టు విడిపించుకొన్నది. అంతప్పట్నుంగా ఆమె కంఠస్వరం నాకెప్పుడూ వినిపించలేదు. ఆమె మాటలు అంత అమూల్యంగా నా మనస్సు కెప్పుడూ నాటుకొని యుండలేదు. ఈ మాటలు ముగించినతోడనే ఆమె తన చేతులు రెండు జోడించి, మరొకరి సహాయం లేకుండానే లేచి కూర్చుండి తన శిరస్సును చాలాక్రిందుగావంచి, పెక్కు నిమిషములవరకూ, తనకు సాధ్యమైనంతహెచ్చు రంగస్థాయిలో, భగవత్ప్రార్థన చేసింది. 'దేవా! నాపాలి శరణ్యా! కృపాకరా ప్రభూ!' అని ప్రార్థించింది. ఆమె నోటి నుండి పునఃచ్చరణగా దివ్య మంత్రాక్షరములు కలకాలెల్లడిన ఆ మాటలు వింతకంటే మరొకటితగా భాషాంతరీకరింపజాలను.

ఔషధ సేవ

నా కంటితడియాగ్లు కొనుటకై నేను గదిలోనుండి బయటకు వచ్చినప్పుడు, న్యూమోనియా వ్యాధి చికిత్సకై డాక్టరులు తెప్పించిన "పెన్సిల్లిన్" అను ఔషధ ద్రవ్యం అప్పుడే ఆగాఖానుమందిరం వసాలాలోనికి వచ్చింది. ఈ ఔషధాన్ని ప్రయోగించి చూడవలెనే ఆసక్తి డాక్టరులకు కూడా అంతగాలేదు. ఆమె కేర్పడిన శరీరస్థితిలో న్యూమోనియా అనేది (శ్వాసకోశ తాపప్రకోపం) కేవలం ఒక ఉపలక్షణంగా ఉన్నటువంటి అవలక్షణమే గాని ప్రధాన వ్యాధిలక్షణం కాదు. మాత్రిగ్రంథుల స్తబ్ధత్వమును పెన్సిల్లిను తొలగింపనే లేదు. ఆదిన్నీగాక, అప్పటికే కాలాతీతమై పోయింది. అయినప్పటికీ, న్యూమోనియా కుద్దేశింపబడిన యీ మహత్తరౌషధమును డాక్టర్లు సిద్ధం చేస్తునేయున్నారు.

సాయంకాలము 5 గంటలకు తిరిగి నేను ధైర్యం తెచ్చుకొని మా అమ్మవద్దకు వెళ్లాను. ఈ సారి ఆమె నన్నుచూచి చిరునవ్వు నవ్వింది. ఆ చిరునవ్వే గత 43 సంవత్సరములనుండియు నన్ను గారాముచేసి అనుక్షణిస్తూ నేనే కట్టకడపటి చిరునవ్వు అది.

మా అమ్మగారిలో మానవతత్వం పూర్తిగా ఉంది. ప్రేమానురాగ భరబంధములు ఆమెకు పూర్తిగా ఉన్నాయి. ఆమెకు నాయందు అనుమతిమైన మక్కువ ఉండేది. ఎవరియందూ లేని ఎక్కువప్రేమ ఆమెనారయెడల చూపించేది. ఆమెకు అటువంటి అధిక వ్యామోహం ఉన్నందుకు ఆమెను క్షమించవలసియున్నదని, ఆమె తరఫున ఆమె చిరపరిచితులు అందరికీ నేను విన్నవించుకొనుచున్నాను. ఏ భగవంతుడు ఆ మెను ప్రేమపూరిత హృదయురాలుగా సృష్టించాడో, ఆ భగవంతుడు ఆమెయందున్న లోపములను తెప్పపుండా, క్షమించగలడు. ఆమె ఆ చిరునవ్వు నవ్వినతోడనే, "పెన్సిలిన్" అనే ఔషధంమీద నాకు కొంత శ్రద్ధ కలిగింది. ఆ విషయమై డాక్టరులతో మాట్లాడి, ఆ ఔషధమును ఆమెకు ఉపయోగించేటట్లు చెయ్యవలెననుకున్నాను. డాక్టరులు కూడా ఆ ఔషధమును వాడి చూడవలెనని అంగీకరించారు. కాని, దానివల్ల నెక్కువ ప్రయోజనం ఉండదేమో అన్నారు. మా అమ్మగారి శరీరమునకు కొంత నొప్పి కలుగకుండా ఇంజక్షనులను యిస్తుంటుకు నేను అంగీకరిస్తున్నానని, గాంధీజీకి తెలిసి, సాయంకాలం, అక్కడ తోటలో ఆయన మామూలుగా వెళ్లి పికారు కూడా మానుకొని, నాతో యీ విషయమై మాట్లాడుటకు నాదగ్గరకు వచ్చారు.

గాంధీజీ హితవు

"నీ వన్ని అద్భుత మహత్తుగల మాలికలను పౌరాణములను తెచ్చినప్పటికి, మీ అమ్మకు వ్యాధి నివారణకాదు. నీవు పట్టుదలవహిస్తే నేను కూడా పరే అని ఒప్పుకుంటాను. కాని, నీ సంకల్పం సద్ధతిస్థ. ఆమె యీరెండురోజుల నుంచి యు మందులుగాని, మంచితీర్థంగాని పుచ్చుకోను అని నిరాకరించింది. ఆమె యిప్పుడు భగవంతుని ఆధీనంలో ఉంది. నీకు గట్టిగా కోరికఉంటే, నీవు ఆ మెవిషయంలో జోక్యం కలుగజేసికోకద్దు. కాని, నీవు అవలంబించే పద్ధతి మంచిదికాదని మాత్రము నేను సలహాయిస్తున్నాను. ప్రాణంపోయే స్థితిలోఉన్న మీ అమ్మకు ప్రతి నాలుగు గంటలకున్ను ప్రతి ఆరుగంటలకున్నూ ఒక్కొక్కఇంజక్షను చొప్పున యిస్తూఉండే యెడల, ఆమెదేహాన్ని వృథాగా నొప్పించిన వాడవవుతావు. ఆసంగతిమాత్రం గ్రహించు" అని గాంధీజీ నాతో అన్నారు. ఇక నేను ఆయనముందు వాదించలేక పోయినాను. డాక్టరులకు కూడా కొంత చిక్కు తొలగిపోయింది.

గాంధీజీకి విలువు

మా నాన్నగారితో నాకు జరిగిన వాగ్వాదములలో చెప్పి అత్యంత మధురమైన వాగ్వాదం ముగిసినతోడనే, ఆయనను మా అమ్మగారు పిలుచుచున్నదనే కబురుపంపించింది. ఆయన వెంటనే వెళ్ళి ఆమెకు ఊతగా ఆనుకొనియున్న వారిస్థానే, ఆమెకు తానే ఆధారంగాఉండి ఆనుకొననిచ్చెను. తనభుజమునకు ఆమె ఆనుకొనియుండగా, ఆమెకు తాను కలుగజేయదగిన ఉపశాంతి నొసంగుచుండెను. నేనున్నూ మరొక పదిమందియున్నూ ఎదుట నిలువబడి చూస్తున్నాము. మా అమ్మగారి ముఖము క్రమేణ నిస్తేజమైపోతున్నది. కాని, ఆమె ఇంకా అప్పుడప్పుడు మాటలు ఉచ్చరిస్తూనేఉంది. తనశక్తిరాశేషన చేత ఉపశాంతి కొరకై చేసులు ఆడిస్తూ ఉంది.

ఒక్క క్షణంలో అంతా ముగిసింది

ఇంతలో ఒక్కక్షణంలో, ఆమె జీవితం ముగించింది. సర్వం సమాప్తమైనది. కండ్లు వెంట అందరికీ నీళ్లు బొటబొటారాలినవి. గాంధీజీ మాత్రం కన్నీళ్లను పైకి రానీయకుండా మింగివేసాడు. చుట్టును అర్ధచంద్రాకారంగా నిలువబడియున్నవా ళ్ళందరూ ఆమెతో కలిసి చిరకాలమునుండియు పాడుచుండినట్టియు, ఆమెకు అభిమాన కీర్తనమైనట్టియు ప్రార్థనా గీతమును పాడిరి. రెండు నిమిషాలలో కస్తూరిబాయి నిశ్చలంగా నిర్జీవమైనది. అక్కడ ఉన్నవారిలో ఒకరు నాతో చెప్పినట్లుగా, మా సాయంకాల భోజనములు పూర్తి యనువరకు, ఆమె ప్రాణం విడువకుండా ఉంది. ఈ నిర్బంధ ప్రవాసంలో సాయంకాలం 6 గంటలకే భోజనాలు చేస్తారు. ఆమె 7-35 గంటలకు పరమపదించినది.

ఈ విషయములన్నీ వ్రాయుచుండిన యీ సమయంలో నేను అలహాబాదుకు (ప్రయాణమై) ప్రయాణమైపోతున్నాను. ఆమె అస్థికలను సోమవారమునాడు గంగలో కలుపుటకు నా వెంట తీసికొని పోవుచున్నాను. ఇవి మా తల్లియొక్క లలితము పైన దోసెడు అస్థికామతేల్లులు. ఈ అస్థులను సర్వ వాంగ్మయాదు అనంతప్రవాహములో కలుపుటకు నేను ప్రయాణము చేసినవి. చితిమీద ఆమె దహనసంస్కారం జరిగిన పిమ్మట, ఆ భస్మరాశిలో నుండి కాస్త్ర విశ్వస్తుగా సేకరించిన శేష్యను లివి వాటిని, ఒక అరటి ఆకులో ఉంచి, పూలతోను కుంకుమతోను పూరించి, సుగంధ ధూపము లర్పించి, మంత్రకముగా అర్పించి, కట్టకడపటి యాత్ర సేవించుటకై నా వెంట గొనిపోవుచున్నాను. ఈ విధంగా నాకు మిగిలిన నా తల్లితో నేనే ప్రయాణం చేయుచున్నాను. కాని రేపటినుంచీ తిరిగి ఆమెతో నే నిక ప్రయాణం చేయను.

గంగా యమునా సరస్వతి త్రివేణి సంగమంలోకి ఆ నదీ సంగమస్థానమున కస్తూరిబాయి అస్థికలను కలుపవలెనని గాంధీజీ స్పష్టంగా తన సంకల్పమును తెలియజేశారు. "కోట్లకొలది హిందువుల కేది అత్యంతపవిత్రతమ సంస్కారమో, అట్టి సంస్కారము మా అమ్మకు ప్రీతికరము" అని గాంధీజీ నాతో చెప్పెను. ఆ విధంగా జరుపవలెనని పండిత మాలవ్యాజీవద్దనుంచి బహుతంతి వార్త కూడా రావడంవల్ల, కలిగిన సంకల్పము మరింత దృఢనిశ్చయమైంది. ఆస్థులలో విశేషభాగం, ఆచారసాంప్రదాయం ప్రకారంగా, పూనాదగ్గరున్న ఇంద్రాయణీనదిలో కలపబడెను. అస్థికలను యీరీతిగా నదిలో కలుపుట ఎంతవరకు శాస్త్రయుక్తంగా పరిపాటియో నాకు తెలియదు. మరి, మరొక ప్రత్యామ్నాయము నాకు కన్పించలేదు. అందువల్ల పూర్వాచారమే అనుసరించాను. ప్రయాగరాజు మాధ్యమయిన ఇంద్రాయణీనదిలో ఆస్థికలను

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిచ్చుకు దినవ తెలిసిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సం॥ నకు	2%
4	,, ,,	2¼%
5 & 6	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

కురుపులు,
మొటిమలు,
వ్రణాలకు అమోఘమయిన యీ ద్రవౌషధాన్ని వాడి చూడండి.

మా కమిస్టులవద్దను బజారులోను కొనుడు.

D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

నిధి సింధూరము

మంచి బలమును కలుగచేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

శ్రీ విస్ ఆమ్ల
తలనూనె
తలవెండ్రుకలు వృద్ధిగావించును

ప్రతి చోట దొరకును.

మాత్ర నుపయోగించండి
40 సంవత్సరముండి ప్రసిద్ధి గాంచినది ఒక్క మా తాయత్తుకే గుర్తుగా ఉన్నది.
శాంపిల్ ప్యాకెట్ 0-20 ఫుల్ పైకెట్ 1-8-0 తెలుపు 40 మాత్రలు పైకి 1-8-0 మద్రాస్ 4/7 అరుణాచల ప్రసాదం ప్రసిద్ధి పొందిన ఆయుర్వేద వైద్యులు కవిరాజు

లివరెక్స్

గుణమేచెప్పగలదు
కుసుమ

స్త్రీల కుసుమ ఋతుబద్ధము
ఋతుశూల వ్యాధులకు కుసుమ
సరాశయరక్షణవారిణి
అమలాపురము

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. గారిపై కేసు

డిఫెన్సువకీలు పిటీషన్ త్రోసివేయబడినది

ప్రాసిక్యూషన్‌తరఫునమరికొందరిసాక్షులవిచారణ

రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 25:— శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్., వెనుక రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు కోర్టులో బెంచిక్లార్కుగా పనిజేసిన శ్రీ కె. అచ్యుత రామయ్యగారిమీద తేబడిన కేసు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారి ఎదుట నేడు తిరిగి విచారణకువచ్చెను.

చార్జిషీటులో వ్రాయబడిన రికార్డులను, డాక్యుమెంటులు యిన్‌స్పెక్టు చేయుటకు అనుజ్ఞ నిమ్మని శ్రీ స్వామినాథన్‌గారి పక్షమున రావుబహద్దరు అవధరాల రామారావుగారు దాఖలుచేసిన పిటీషనుపై నేడు మేజస్ట్రేటుగారు ఆర్డరును వేసిరి. పిటీషను డిస్‌మిస్ జేసిరి.

తరువాత ప్రాసిక్యూషన్ పక్షమున 9 వ సాక్షిగా తౌనాల అప్పన్న అనే అప్పల స్వామిగారిని పరీక్షచేసిరి. తాను బస్సు డ్రయివరు ననియు, తమ బస్సుయజమాని రాజు సీతారామయ్యగారనియు, తాము నడిపించు బస్సు సామర్లకోట రాజమహేంద్రవరము మధ్య పోవునదనియు, నుడివిరి. అనపర్తి దగ్గర రెండు సంవత్సరములక్రిందట సబుకలెక్టరు స్వామినాథన్ తమ కౌరున ఓవరులోడులో నుండగా పట్టుకొనిరనియు, తమ జేబులోనుండి మనీపర్సు తీసికొనిరనియు, పర్సులో ఇరువది రూపాయలు చిల్లర వుండెననియు, ప్రెషరుగా జుమ్ము తీసికొనిరనియు, కండక్టరు వద్దనుండి ఏడురూపాయల చిల్లరవసూలు చేసిరనియు, తరువాత కొంతకాలమునకు గాజులు యిచ్చివేసిరనియు; తమ్ము విచారించలేదనియు, జరిమానా వేయలేదనియు నుడివిరి.

తొమ్మిదవసాక్షి యిచ్చిన సాక్ష్యమునకును, కేసునకును ఎట్టి సంబంధము లేదని శ్రీ స్వామినాథన్‌గారి పక్షమున శ్రీ అవధరాల రామారావుగారు తెల్పిరి. ఈసేరము సందర్భమున పంపబడిన ఫస్టు ఇన్‌ఫర్‌మేషన్ రిపోర్టులోనుండి కొన్ని ముఖ్య విషయములను రామారావుగారు చదివి వినిపించిరి. "1941 సి. సి. నెం. 114 లో ముద్దాయి తౌనా అప్పలస్వామికి 9-8-41 వ తేదిని పదిరూపాయలు జరిమానా వేసినారు. ఈసొమ్ము 12-8-41 తేదివిరసూలు అయినది. అప్పుడు జాయింటు మేజస్ట్రేటుగా నున్నవారు యీసొమ్మును గుమాస్తా కె. అచ్యుతరామయ్యగారికి రసీదు యిచ్చియుండరు. కెలాను నెంబరు, సొమ్ము ట్రెజరీకి పంపబడిన తేదీలయందు 16 వ కాలమునందు 11-8-41 తేదిగల కొంగ నెంబరు నెంబరు 8096 దూసబడినది. విచారించగా గుమాస్తాగారివద్ద కొంగ నెంబరు దొంగనెంబరు అని తేలినది. గుమాస్తా యీ సొమ్మును తప్పకుండా అపహరించెను. ఈ విషయమునుగురించి విచారించి చర్యతీసికొనవలెను." అని 12-10-43 తేదిని రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు శ్రీ ఏ. ఉద్దండరామన్ వీళ్ళగారు రాజమండ్రి పోలీసువారికి ఫస్టు ఇన్‌ఫర్‌మేషను రిపోర్టును పంపిరి.

1941 సి. సె 144 లో రక్షింపబడిన తౌనాల అప్పలస్వామి 9 వ ప్రాసిక్యూషన్ సాక్షి, నేను శ్రీ స్వామినాథన్‌గారు తమ జేబులోనుండి పర్సు, ఇరువది రూపాయలు తీసినట్లు చెప్పుచున్నాడు. ఈ సాక్షి స్వామినాథన్‌గారు కొంగతనము చేసిరని తెల్పుచున్నాడు. ఇతనియిచ్చిన సాక్ష్యమునకు, నేడు జరుగుచున్న కేసునకును సంబంధము లేదనియు, అందు చేత క్రాసు పరీక్ష చేయమనియు శ్రీ అవధరాల రామారావుగారు తెల్పిరి. దమ్ముడిసాక్షులచే సాక్ష్యము చెప్పించి శ్రీ స్వామినాథన్‌గారిపై నేరారోపణ చల్లించు పద్ధతిలో ప్రాసిక్యూషనువారు వకపూన్చుయుండవలె ననిరి.

ఈ సాక్ష్యమునకును, కేసునకును గల సంబంధమేమియో తెలుపమని పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ బెజ్వాడ సుబ్బారావుగారిని కోర్టువారు అడిగిరి. చార్జిషీటు 6 వ షీటులో జరగి, రెండు ముద్దాయిలు కోర్టు రికార్డులలో—వెలానలు, జరిమానా రిజిష్టర్లు మొదలునూనిలో, తప్పుడు వ్రాతలు వ్రాసిరని వ్రాయబడియున్నదని పబ్లికు ప్రాసిక్యూటరుగారు తెల్పిరి.

1941 సి. సి. 114 లో సమ్మతి ప్రకారము రిపోర్టులో వ్రాయబడిన కొంగ వ్రాతలను గురించి ఏమైన చార్జిషీటులో వ్రాయబడియున్నదా యని కోర్టువారు పబ్లికు ప్రాసిక్యూటరుగారిని అడిగిరి.

స్పష్టముగాలేదని ఎడిషనల్ ప్రాసిక్యూటరు చెప్పుచునియు 9 వ సాక్షి యిచ్చిన సాక్ష్యమునకును, రికార్డులకును గల సంబంధము యిందు తెలిపెదనని పబ్లికు ప్రాసిక్యూటరుగారు తెల్పిరి.

అంతట 9 వ సాక్షి సాక్ష్యమును కోర్టువారు అంగీకరించిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 10 వ సాక్షిగా ఒక్క కండక్టరు ఏలూరు గల్లిరాజుగారిని పరీక్షచేసిరి. తమ బస్సు ఓవర్ లోడుగా నుండెననియు, అనపర్తివద్ద సబుకలెక్టరు స్వామినాథన్‌గారు తమవద్ద 7 రూ. చిల్లర వసూలుచేసిరనియు, యీ విషయము తమ యజమానికి తెల్పితిమనియు, స్వామినాథన్‌గారు పట్టుకొనిన కేసును రాజమండ్రి సబు మేజస్ట్రేటుగారు విచారించి 10 రూపాయల జరిమానాను విధించినరనియు తెల్పిరి.

క్రాసుపరీక్షలో పదిరూపాయల జరిమానేకాక, రెండు రోజులు శిక్షపడినదనియు, తాము అనపర్తి విశేషముల గురించి రాజమండ్రి ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారి యెదుట ప్రమాణముచేసి స్టేటుమెంటును యిచ్చితిననియు తెల్పిరి. స్వామినాథన్‌గారు పట్టుకొనిన కేసులో ప్రయివరుకు జరిమానా పడలేదనిరి. తనకును, డ్రయివరుకును జరిమానా పడినదని రాజమండ్రి ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారి యెదుట ఏల చెప్పితిరని అడుగగా ఆకోర్టువారి యెదుట చెప్పినది సరికాదనియు, యీ కోర్టువారి యెదుట చెప్పినదే సరి అయినదనియు తెల్పిరి.

బస్సు యజమాని శ్రీ రెడ్డెం సీతారామయ్యగారిని 11 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా విచారించిరి.

క్రాసుపరీక్షలో తమకేమీ అకౌంటు బుక్కులు లేవనియు, నేర్పాటుకొనుగాని, ఇన్‌కంటాక్సునుగాని చెల్లించమనియు తెల్పిరి.

జానా అప్పమ్మగారికిరాయి జట్కా డ్రయివరు శ్రీ మూసల బాలయ్యగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 12 వ సాక్షిగా విచారించిరి. 1941 లో బూరుగుపూడికి జట్కా తోలుచుండగా రాజమండ్రికి రెండుమైళ్ల అవతల తమ జట్కా, సబుకలెక్టరుగారి కారు తారసిల్లుట తటస్థించెననియు, సబుకలక్టరుగారు తన్ను తిట్టి రసీదు పర్సును, అందులో నున్న 0-4-0 సు (పావలా) ప్రయాణికులు యిచ్చిన 1-4-0 లను తీసికొనిరనియు, తనకు రసీదుయివ్వలేదనియు, తన్ను రాజమండ్రిలోకాని చోటు కరములోకాని విచారించలేదనియు నుడివిరి.

జట్కా యజమాని చెల్లెలు కొరుకు శ్రీ సంధాకా సీతయ్యను ప్రాసిక్యూషన్ పక్షమున 13 వ సాక్షిగా విచారించిరి. 12 వ సాక్షి చెప్పినవిషయములనే వీరు కూడ చెప్పిరి.

రాజమండ్రితాలూకా ఆఫీసు బంట్రోతు ముక్తా పెద్దిరాజుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 14 వ సాక్షిగా విచారించిరి. సబుకలక్టరు ఆఫీసులో రాయితుగా చాలకాలము పనిచేసితిమనియు, 1941 లో పాలంగర పెట్టవద్ద పకజట్కాను ఆపి, జట్కావాని పర్సును, రూపాయి పావలాను సబుకలెక్టరు స్వామినాథన్‌గారు తీసికొనిరనియు నుడివిరి. జట్కావానిని గురించిరి. పోలీసువారు తన్ను ఏమీ పరీక్షచేయలేదనియు, ఇతనిపేరు జగ్గారావుగారని తాను చూచుటలేదనియు తెల్పిరి.

క్రాసుపరీక్షలో సబుకలక్టరు స్వామినాథన్‌గారి బదలీకి పూర్వము తమను బందోబస్తుగా రాజమండ్రి తాలూకా ఆఫీసుకు బదలీచేసిరనియు, వెడ్డనపతకు బదలీచేసిన సంగతి తనకు తెలియదనియు నుడివిరి. చోళవరము ప్రయాణము సందర్భమున రూపాయి కొనితే. ఏ. బస్సులో ప్రయాణము చేసినట్లు వ్రాసితీసికొనలేదా యని ప్రశ్నింపగా పోలీసువారు పబ్లిక్‌వర్కు జట్కాలో బస్సులో వెళ్లితిమని నుడివిరి.

ప్రాసిక్యూషను పక్షమున రిటైర్డు పోలీసు కానిస్టేబులు శ్రీ కుప్పాల సూర్యనారాయణగారిని ప్రాసిక్యూషను పక్షమున 15 వ సాక్షిగా పరీక్షచేసిరి. 1941 లో తాము గోకవరము స్టేషనులో పోలీసు కనిస్టేబులుగ నుంటిమనియు, అప్పుడు రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు కోర్టుకు కానుపెమోసు, వారంటు మీద పార్థసారథిపట్టును, 75 రూపాయల సొమ్మును తీసికొని వెళ్లితిమనియు, సొమ్ము కలక్టరు స్వామినాథన్ గారి కిచ్చితిమనియు, సొమ్ము రసీదు కలక్టరుగారి మునుపటివలె గుమాస్తా అచ్యుతరామయ్యగారు వ్రాసి యిచ్చిరనియు తెల్పిరి.

[illegible] లో 1941 లో స్టేషను రైటు [illegible] మంగన్నగారిని 16 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా విచారించిరి. 15 వ సాక్షి చెప్పిన విషయములనే వీరుకూడ చెప్పిరి.

26 వ రోజు విచారణ

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. రాజమండ్రి సబుకలక్టరుగా పనిచేసిన శ్రీ కె. అచ్యుతరామయ్యగారి కేసులో నేడు స్పెషల్ మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించిరి.

ధూప్పాయులును, ఫైరు ఇన్సిగ్నేషను కంట్రాక్టరును శ్రీ సుంద్రు పట్టాభిరామయ్యగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 17 వ సాక్షిగా పరీక్షచేసిరి. 1939 లో భూమి స్వాధీనపు కేసు నొకదానిని తాము రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారి ఎదుట దాఖలు చేసితిమనియు, జాయింటు మేజస్ట్రేటుగా పనిచేసిన శ్రీ స్వామినాథన్‌గారు తమకేసులో 75 రూపాయలు ఖర్చులక్రింద యిమ్మని ఆర్డరువేసిరనియు, జాయింటు మేజస్ట్రేటుకోర్టువారు పంపిన వారంటు పైని గోకవరము పోలీసువారు రాసొమ్మును వసూలుచేసిరనియు, యీ 75 రూపాయలను తమకు ఎన్నిసార్లు అడిగినను, ఎన్నిపిటీషనులు పెట్టినను, స్వామినాథన్‌గారు కాని, సుమస్తా అచ్యుతరామయ్యగారు కాని యివ్వలేదనియు, యీ విషయమై పోలీసువారికిని, రాజమండ్రి ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు గారికిని స్టేటుమెంటులు నిచ్చితి ననియు నుడివిరి.

క్రాసుపరీక్షలో గత సంవత్సరపు ఫలసాయమునిమిత్తము డిపోజిట్టు చేసిన 492 రూపాయలను, యీ 492 రూపాయలకు శ్రీ స్వామినాథన్‌గారు రీఫండు పంచరు యిచ్చిరనియు, యీ సొమ్ము తమకు ముట్టినదనియు నుడివిరి. 75 రూపాయల నిమిత్తము శ్రీ స్వామినాథన్‌గారికి పిటీషను దాఖలు చేసితిమనియు, యీ పిటీషనును తమ ప్లీడరు శ్రీ పెదపాటి శ్రీరామమూర్తిగారు కాని, వారి గుమాస్తా కాని వ్రాయలేదనియు, యింకొక ప్లీడరు గుమాస్తాచేత వ్రాయించితిమనియు నుడివిరి. పోలీసువారికిచ్చిన స్టేటుమెంటులో తమ ప్లీడరు శ్రీ రామమూర్తిగారిద్వారా స్వామినాథన్ గారి వద్ద పిటిషను దాఖలుచేసితిమని ఏల వ్రాసితిరని అడుగగా అట్లనే వ్రాయించితిమని చెప్పిరి. రాజమండ్రి ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారికిచ్చిన స్టేటుమెంటులో ఒకసారి మూలవాణిగా 75 రూపాయల విషయమై స్వామినాథన్‌గారిని అడిగితిమని వ్రాసియున్నారాయనియు, పిటీషను విషయమై ఏల చెప్పలేదనియు అడుగగా పొరపాటున విటీషను విషయమై చెప్ప లేదనిరి. ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారికిచ్చిన స్టేటుమెంటు సరిఅయినదా, యీ కోర్టువారి కిచ్చినది సరిఅయినదా అని అడుగగా యీ కోర్టువారి ఎదుట చెప్పినదే సరి అయినదని చెప్పిరి.

తంతిరొండ వాస్తవ్యులను శ్రీ బద్దిపెడ్డి వెంకటరెడ్డిగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 18 వ సాక్షిగా విచారించిరి. శ్రీ మండ్రు పట్టాభిరామయ్యగారు తెచ్చిన స్వాధీనపు కేసులో తమవద్దనుంచి గోకవరము పోలీసువారు 75 రూపాయలు వసూలు చేసిరని తెల్పిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 19 వ సాక్షిగా రాజమండ్రి వాస్తవ్యులను శ్రీ మాటూరి ఉమామహేశ్వరరావుగారిని పరీక్షచేసిరి.

ఈ సాక్షి విచారణ ప్రారంభమునకు పూర్వము యీ కేసుకు సంబంధించిన ఫైలును చూచుటకు అనుజ్ఞనిమ్మని కోర్టువారిని పక్షమున రావుబహద్దరు అవధరాల రామారావుగారు అడిగిరి. ఈ ఫైలు కనిపించుట లేదని పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ బెజ్వాడ సుబ్బారావుగారు చెప్పిరి.

పిమ్మట సాక్షి వాంగ్మూలము నిచ్చెను. తన్ను 1941 లో మోటారు ప్రమాదము కేసులో ప్రాసిక్యూషను చేసిరనియు, శ్రీ టి. యస్. స్వామినాథన్ గారు యీ కేసును విచారించి 15 రూపాయలు జరిమానాను విధించినరనియు, తీర్పు 1941 డిసెంబరు 20 వ తేదీని చెప్పిరనియు, ఆ నాటి జరిమానా జాయింటు మేజస్ట్రేటుగారి కిచ్చితిననియు, పత్రము యిచ్చిన సొమ్మును స్వామినాథన్‌గారు తమ పర్సులో పెట్టుకొనిరనియు తెల్పిరి. గుమాస్తా అచ్యుతరామయ్యగారిని (రెండవ ముద్దాయి) రసీదు నిమ్మని, కలక్టరుగారు చెప్పిరనియు, ఇందుగోజీలు యిచ్చిన తరువాత గుమాస్తాగారు ఒక తెల్ల కాగితము మీద వ్రాసి రసీదుగా యిచ్చిరనియు, తమగుమాస్తా శ్రీ గంటి సుబ్రహ్మణ్యగారు వల్లి రసీదును తీసికొని వచ్చిరనియు, తాము జరిమానా సొమ్ము చెల్లించినప్పుడు తమ బంధువు శ్రీ మురిచేటి జనార్దనముగారును, తమ గుమాస్తా శ్రీ గంటి సుబ్రహ్మణ్యగారును వచ్చిన వుండిరనియు నుడివిరి. జరిమానా చెల్లించినప్పుడు, రసీదు యిచ్చినవారు తమ దయిరీలో వ్రాసికొంటిమని నుడివిరి.

క్రాసుపరీక్షలో మోటారు ప్రమాదము గురించి పోలీసువారికి రిపోర్టుచేయనందులకు తమపై కేసును పెట్టినదనియు, మోటారు ప్రమాదము 1941 అక్టోబరు 8 వ తేదీన జరిగెననియు, డయిరీలో మోటారు ప్రమాదమును గురించి వ్రాయలేదనియు, మరుసగా నిర్వారణ జరుగుటచే వాయిదాలను డయిరీలో వ్రాయలేదనియు నుడివిరి. ప్లీడరు ఫీజును 1941 డిసెంబరు 22 వ తేదీన చెల్లించితిమనియు, ఆ విషయమును తమ డయిరీలో వ్రాసికొంటిమనియు నుడివిరి. డిసెంబరు 20 వ తేదీని, డిసెంబరు 22 వ తేదీని డయిరీలో కొన్ని అయిటమ్సు వ్రాసిరనియు, తెలుగు తేదీలలో మూడు అయిటమ్సు వ్రాసినదానిలో ఏల వ్రాయకున్నదనియు అడుగగా ఖాళీ వున్నదని చప్పుకొనిరి. జరిమానా చెల్లించినట్లు డిసెంబరు 20, 22 వ తేదీలలో కూడ ఏల వ్రాసితిరని అడుగగా 22 వ తేదీని రసీదు యిచ్చినాము గనుక ఆ తేదీనకూడ జరిమానా విషయమై వ్రాసితిమని నిరి. ఈ విషయములను దయిరీలో వ్రాసితిరా యని అడుగగా నేదని చెప్పిరి.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

ద్రాక్షారామం

ఫిబ్రవరి 23: కూర్చుగోదావరి జిల్లా పూర్వకారంఘనుల ఫిల్యాటీ రిజిస్ట్రారు యస్. రామారావు నాయుడుగారు 22 తేదీ సాయంత్రం జరిగిన పూర్వకారంఘ సంచాయితీదారుల సభలో మతస్థైతిక ధర్మవృద్ధులు, ఎట్లు పూర్వకారమూర్తులపై యూధాన పడియున్నవో వివరించుచూ ప్రసంగించిరి.

చిత్తూరు

ఫిబ్రవరి 27: జిల్లాకలెక్టరు ఆఫీసులో బిత్తూరు హాలోలోనీలో ఆపరేటివు స్టోర్సు డైరెక్టరుల సమావేశం జరిగింది. ఈ సమావేశము డిపిట్యాంను చేయనింగు అమలులో నికి వచ్చిన తర్వాత అమ్మకం గురించి చర్చించి ధరలను నిర్ణయించినట్లు తెలియుచున్నది.

గుంటూరు

శ్రీ మహాలక్ష్మి పవన మందిరపు ఏకాదశ వార్షికోత్సవము మొదటిదినము శ్రీమతి లక్ష్మీ భాస్కరరావుగారి అధ్యక్షతక్రింద జరిగెను రెండవదినము శ్రీమతి కొండా పార్వతిబాయి ఎ. ఏ., గారు స్త్రీలు ఈ సహజములో వివిధిగా చేరి, విజ్ఞాన పూర్వకమైన సమస్యలను గూర్చి తర్కించుటయో, మాట్లాడుటయో ప్రతివారము జరుగవలెనని కోరారు. శ్రీమతి మస్తి బాలా త్రిపురసుందరమ్మగారు రెండవదినపు కార్యక్రమమునకు, అధ్యక్షురాలుగా నున్నారు శ్రీమతి జొన్నపల్లి బాలా త్రిపురసుందరమ్మగారు, అధ్యక్షురాలు, లక్ష్మీ పవనమందిరము చేసిన సేవను గూర్చి చెప్పుచు, యితర సోదరీమణులు కూడా ఈ లక్ష్మీ పవనమందిరమునకు సహాయము చేయవలెనని కోరారు.

మదనపల్లి

మదనపల్లిలో ఈ వరకు నిరక్షరాయిలుకు చేసియుండిన రేషనింగు విధానంలో కొంత మార్పు జరిగింది. మరల లెక్కలను తీసి కొత్తగ రేషనింగు కార్డులను సంచిపెట్టుతూ ఉన్నారు. దీని ప్రకారం ముమ్మడికంటె తక్కువగ నూనెను ఇస్తారు.

ఫిబ్రవరి 19: నిన్నటిదినం సబ్‌కలెక్టరు శ్రీ యస్. వెంకటరామన్ ఐ. సి. యస్., గారి అధ్యక్షత క్రింద రెడ్‌క్రాస్ సంఘపు వార్షిక సమావేశం జరిగెను.

గోపాలకృష్ణ గోఖలేగారి 29 వ మృత వార్షికోత్సవ జ్ఞాపకార్థము నేడు కళాశాల విద్యార్థిని ప్రార్థన సమావేశంలో శ్రీ ఇ. యస్. సుబ్రమణ్యంగారు గోఖలేగారి స్వార్థత్యాగము, సంఘసేవ దేశభక్తి పరాయణతి మొదలగు సుగుణసంపదలు విద్యార్థినీ విద్యార్థులు అలవరచుకోవలెనని చెప్పిరి.

హొసపేట

స్థానిక మునిసిపల్ కౌన్సిలర్‌గా రను శ్రీ జనాబ్ కే. పాషా సాహెబుగారు తమ మూడు సంవత్సరములుగా తాను చెల్లించవలసియుండు మునిసిపల్ పన్ను చెల్లించియుండలేదని కనుగొనబడి తిరస్కరణమున అతను తన సభ్యత్వమును గోల్పోయినాడని ప్రకటించగా, అందుపై ప్రెసిడెంటు సాహెబుగారు తాను పన్నును చెల్లించియున్నానని యును, ఆఫీసువారున అది జమకట్టుకొనక యుండుట విపరీతమనియును, తన సభ్యత్వమును రద్దుచేయు విషయమునున తన ఆక్షేపణ గలదనియు తెలియజేసి, అందుపై మునిసిపల్ అధికారులు ఈ విషయమును బళారి జిల్లా జడ్జిగారు విచారించి నిర్ణయించవలసినదని శ్రీ ప్రెసిడెంటు సాహెబుగారు మునిసిపల్ కౌన్సిలర్‌గానే యుండుటకు తీర్మానము ప్రకటించియున్నారు.

అప్పుడు శ్రీ స్వామినాథన్‌గారి తరుపున రావుబహద్దరు అవధరాల రామారావుగారు కోర్టువారికి కొన్ని విషయములను తెలియజేసిరి. దాక్యుమెంటులను పుట్టించుటకు పుట్టగలున్నదనియు, సాక్షి యిందులో పాల్గొనియనియు నుడివిరి.

తరువాత సాక్షిని తిరిగి పరీక్షలు గారు క్రాసు పరీక్ష చేసిరి. పోలీసువారి కిచ్చిన రిపోర్టులో అప్పుడే, జరిమానా తేదీ డిసెంబరు 21 అని ఏల వ్రాసిరని అడుగగా రసీదుపైని 22 వ తేదీ యుండుటచే అట్లు వ్రాసితి మని నుడివిరి. స్పెషల్ డ్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టరుగారు తమ్ముగా జమంద్రి జాయింటు మేజస్ట్రేటు కోర్టుకు తీసికొనివచ్చినదనియు, 7-10-43 తేదీని యీ కేసుకు సంబంధించిన కేసుపత్రములను సూచించిరనియు, పత్రములు తిరిగి పంపేయగా తీర్పు డిసెంబరు 20 వ తేదీని చెప్పినట్లు వుండెననియు తెలిపిరి. తమ డయిరీవిషయమై పోలీసువారి కిచ్చిన రిపోర్టులో ఏల వ్రాయలేదని అడుగగా అనవసరమని తోచుటచే వ్రాయలేదనిరి.

రీ ఎగ్జామినేషనులో డిసెంబరు 20-22 తేదీలలో డయిరీలో వ్రాసినవిషయములలో ఏల వ్యత్యాసము గమనించినదని అడుగగా పరాయిపోయినదేయుండుటకు కారణము చెప్పి వ్రాసితి మనియు, అందుచేత మార్చివ్రాసితి నని యు నుడివిరి. అప్పటి బరు 19 వ తేదీకూడ డయిరీలో కేసుకు సంబంధించిన చిల్లరపర్సు వ్రాయబడియున్నదని నుడివిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 20 వ సాక్షిగా శ్రీ మురిచేటి జనార్దనముగారిని పరీక్షచేసిరి. 19 వ సాక్షి చెప్పినవిషయములనే వీరుకూడ చెప్పిరి. (స్వ. వి.)

ఉచితము
5 సం॥ గ్యారంటీగల నిజమైన రిస్టువాచి.
మా స్థాంపర్డు స్కూగోల్డు దాని ఆభరణాలు నిజమైన బంగారంవలె నుండును. ఎంత తెలివిగల నగల పర్తరుడుగూడ భేదం కనుక్కోలేడు.
మా స్థాంపర్డు గోల్డును విస్తారంగా వ్యాప్తిచరచడానికి 3 డు॥ స్థాంపర్డు గోల్డు4 వాచీ మరియు 2 చైనులు ఒక జత తెలిపోగులు, రెండు బాంబే ఫ్యాషన్ పుంగరాలు అన్నీ రు 25/-లు పరిమగలవి రు 5-లకు మాత్రమే యివ్వబడును. మా ప్రైవేటుకస్టమర్ల ప్రకారం అర్డర్లుపంపు ప్రతి యేజంటుకు ఒక నిజమైన రిస్టువాచి నష్టయిచేయబడును. ఒకటి చేయుటకో 3 నెల్లు తెప్పించుకొన్నచో బోనస్సుగా ఉచితము. 2 (2-91)
WEST END TRADERS, (A. P.) P. B. 43, AMRITSAR (Punjab)

పాత్రలలో మీరు కోరేది
అందము,
త్వరగా వేడెక్కుట,
దీర్ఘకాలం మన్నుగడ,
తేలికదనము,
శుభ్రత.

క్రౌన్ PURE ALUMINIUM THE CROWN బ్రాండ్

అల్యూమినియం పాత్రలే

యీ అన్ని విషయాలలో మీకు తృప్తినిచ్చును.
అల్యూమినియములో దేనికైన, ప్రతి వస్తువుకు కూడు గ్రాసిగా వుండు.
అల్యూమినియం పాత్రసామానులు యెప్పుడైనా తిరిగి కోరబడును.

జీవన్ లాల్ (1929) లిమిటెడ్.,
127, మింటువీధి, మద్రాసు. — హెడ్డాఫీసు: 101, క్లయివువీధి, కలకత్తా.
బ్రాంచీలు: బొంబాయి, రాజమండ్రి, ఢిల్లీ, ఏడెన్, రంగూన్.
ఫ్యాక్టరీలు: కలకత్తా, బొంబాయి, మద్రాసు, రంగూన్, ఏడెన్.

సిటీలో చిల్లరవర్తకులు: క్రౌన్ అల్యూమినియం స్టోర్సు, 109 మింట్‌వీధి, మద్రాసు మరియు యితర ఘరానాడీలర్లు.

ధరలు పడిపోవడంవల్ల
మీరేమైనా
చిక్కుల్లో పడతారా?

ఈ మధ్య ఒకప్పుడు బంగారం, వెండి, నగలు, ఇళ్లువాకిళ్లు, తయారయిన సామానులు – వీటిమీద డబ్బు పెట్టుబడి పెట్టడం నూలా భద్రమయిన విధానం అని అనుకొనేవారు. కాని, ఇప్పుడు ధరలు తగ్గడం ఆరంభిస్తున్నవి; యుద్ధం ముగియడంతో, అలజడికి దోహతీసినవారని విచారిస్తూనట్లు తెలవవలసి వస్తుంది. "భద్రమైన" పెట్టుబడులను హెచ్చు ధరలలో సంపాదించడంవల్ల, లక్షలకొద్దీ అవినేకులు, ధరలు తిరిగి మామూలుకు వస్తూవున్న కొద్దీ తాము నిల్వచేసినది తగ్గిపోవడం రప్పకచూస్తారు.

మీరు ఇట్టిది జరగకుండా చూడండి! మీరు కష్టపడి నిల్వచేసిన ధనాన్ని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద పెట్టండి; ఒక్కొక్కదాని ఖరీదు రూ. 10 లు, కాని, 12 ఏళ్ల తర్వాత ఒక్కొక్కదాని విలువ పూచీగా రూ. 15 లు అవుతుంది.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను మొదటి మూడేళ్ల తర్వాత ఎప్పుడయినా రొక్కంగా మార్చుకోవచ్చు. ఈ సర్టిఫికెట్లపైన ఇన్‌కంటాక్సు లేదు. ప్రతి పెట్టుబడిదారునూ రూ. 5,000/-లకు మించకుండా ఈ సర్టిఫికెట్లను కొనవచ్చును.

మీరు నిల్వచేసిన ధనాన్ని
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద
పెట్టుబడి పెట్టండి
మీ ధనం భద్రంగా వున్నదని గ్రహించండి.
- నేడే ప్రారంభించండి!

రిజిస్ట్రేషన్ - తెలివిగల ముందుజాగ్రత

అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో నివసించేవారి సౌకర్యంకోసం, లక్నోలో యు. పి. పోస్టుమాస్టర్ జెనరల్ అధికారం క్రింద ఒక సెంట్రల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు తెరవబడ్డది. దీనిలో, డిపెన్సు సేవింగ్స్ సర్టిఫికెట్లు, పోస్టాఫీసు క్యాష్ సర్టిఫికెట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కలవారు తమ సర్టిఫికెట్లను ఉచితంగా రిజిస్టరు చేయించుకోవచ్చు. ఇందువల్ల, ఒకవేళ సర్టిఫికెట్లు పోయినా, నాశనం చేయబడినా, తమ హక్కును సులభంగా నిరూపించుకోవచ్చు. పూర్తి వివరాలు మీ దూరి పోస్టాఫీసులో తెలుసుకొనండి.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను సేవింగ్స్ బ్యాంకు వున్న ఏ పోస్టాఫీసులోనైనా కొనవచ్చు.

CPU 421

శతమూలికాదివేహ్యాము &
లోహభస్మకసిందూరము
సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మాబ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భుజంగరావ్ వైద్యశాల,
తాళ్లరేవు, తూర్పుగోదావరి



భారతదేశంయొక్క వివిధ పారిశ్రామిక కేంద్రాలలోవుండి, అనేక లక్షల పెట్టుబడీ, అనేక వేలమంది పనివాళ్లనూ గలిగిన 32 పారిశ్రామిక, వ్యాపారసంస్థల కూడలియైన జె. కె. ఇండస్ట్రీసువారు తయారుచేసే అనేక వస్తువుల నాణ్యమునకు ఈ జె. కె. మార్కు చిహ్నముగా నున్నది. దీనిద్వారా మీ డబ్బుకు తగిన విలువయున్నూ, తృప్తియున్నూ, దీర్ఘోపయోగమున్నూ గ్యారంటీ చేయబడును.

మా వస్తువులు & మా వ్యాపారసేవ

నేత: పత్తి * హోయిజరి * వూలు * గృహోపయోగమునకూ. పరిశ్రమకూ నూనెలు. సబ్బులు * పనస్పతి. పంచదార మరియు ఇతర ఆహార వస్తువులు * ఎలక్ట్రిక్ పరికరాలు. ప్లాస్టిక్ * రబ్బరు వస్తువులు * ప్లయివుడ్ మరియు నిర్మాణపు రేకులబోర్డులు * ప్రింటోర్డు మరియు పల్పుబోర్డు * గాజు సామాను * అల్యూమినియం * ప్రొడ్యూసరు—గ్యాసు రవాణా * పైర్ల రిపేరింగు * బ్యాంకింగు. బీమా. పైనాన్సు. పెట్రోలియం * నార * ఇనుము * ఉక్కు *

జె. కె. ఇండస్ట్రీస్
కమలా టవర్, కాన్పూరు.

JK. 4C—Telugu

బహిష్టు నిలిచిపోయి సంతాప పడుచున్న స్త్రీ "ఆక్టివ్" బిళ్లలు వాడవలెను.

ఆక్టివ్ నిరపాయకరమైనది. గుణమిచ్చును ఏ కారణమువల్ల నిలిచిపోయిన బహిష్టు అయినను, 24 గంటలలో చక్కబడును. గత 30 యేండ్ల నుండి డాక్టర్లు వాడుచున్నారు.

నోటు:—ఈ బిళ్లలు గర్భిణీ స్త్రీలకు వాడగూడదు. ఇతరులకు ఒకసీసా చాలును (ఇంగ్లండులో తయారైనది)

ఖరీదు పూర్తి మోతాదు రు. 7-8, సగం మోతాదు రు. 4-8, వి. పి. చార్జీ వేరు.

అన్నిరకాల కెమికల్ అండ్ మెకానికల్ కాంట్రాప్టెవులు దొరకును.

స్త్రీల గర్భనిరోధానికి ఆస్పిలెక్ గర్భనిరోధి జెల్లి (ఇంగ్లండులో తయారైనది) 1-8 రు. 3-8
బయోఫాం గర్భనిరోధి చూర్ణం (ఇంగ్లండులో తయారైనది) 1-8 రు. 2-0
పోస్టేజి వేరు.

పురుషులకు రబ్బరు సాధనములు

వెరోటెక్సు ఫ్రెంచి లెటర్సు (మేలురకము)	డజన్	రు. 3-8	పోస్టేజి వేరు వల్ల—రు. 1/- లోపు అర్డరుకు పోస్టల్ అర్డరు గాని ఈ 1½ స్టాంపులు గాని పంపుము.
వెరోటెక్సు ఫ్రెంచి లెటర్సు	డజన్	రు. 2-8	
లిక్ వావబుల్ పారగన్	,,	రు. 7-8	
లేటెక్సు అమెరికన్ టిప్సు (మేలురకం వల్కనైజ్డు)		రు. 7-8	

బాబులు యింగ్లీషులో వ్రాయుడు.

VERONA TRADING CO., Davar House, Opp., Kitab Mahal 199, Hornby Road, BOMBAY I.

స్టాకులు దొరకుచోటు: కెజవాడ మెడికల్ స్టోర్సు, కెజవాడ.

Tel: COOPFIRE. Phone No. 4361. P.B No 1249

కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు:
379, చైనాబజారురోడ్డు, బ్రాంచ్ ఆఫీసులు: కో-ఆపరేటివు బ్యాంకు బిల్డింగు, మదరాసు.

ప్రెసిడెంటు:
దివాన్ బహదూర్ ఎం. కొలసుందరంనాయుడు, C. I. E.

వైస్ ప్రెసిడెంటు:
రావుబహదూర్ ఎన్. ఆర్. స్వామియప్ప మొదలియార్, M. L. C.

1. మీ గృహములకు, చరాస్థులకును, అగ్నిప్రమాదములవల్ల సంభవించు నష్టములకు మా సంఘములో అగ్ని భీమా చేసుకొనిన యెడల మేము మీకు సహాయము చేసెదము.
2. మా సంఘము హిందూదేశములో అగ్ని భీమా వ్యాపారము చేయుటకు ప్రప్రథమములో స్థాపింపబడిన అగ్ని భీమా సహకార సంస్థ.
3. అశాంతి అల్లరులు యెక్కువగా యున్న ఈ రోజులలో మీకు మీ ఆస్థులకు బందిపోటులవలన నష్టములు సంభవించగలవు. ఇట్టి పరిస్థితిలో మా సంఘములో మీరు భీమా చేయిస్తే బందిపోటులవలన మీకు కలిగే నష్టములు మేము తీరుస్తాము.
4. సహకారసంఘాల రిజిస్ట్రీరుయొక్క తనిఖీలో బడి మా సంఘము దినదినాభివృద్ధి గాంచుచున్నది.

అన్ని చోట్లను యేజంట్లు కావలెను.

వివరములకు ఈ దిగువవారికి వ్రాయుడు:

నండూరు రామకృష్ణారావు, కాకి రామారావు అండ్ కంపెనీ, ప్రిన్సిపలు యేజంట్లు, పవనుపేట, ఏలూరు.
బొలాంతరపు సూర్యనారాయణరావు, ప్రిన్సిపలు ఏజంటు, కాకినాడ.
పి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపలు ఏజంటు, పార్కురోడ్డు, కెజవాడ
ఎ. శ్రీరాములునాయుడు, ప్రిన్సిపలు యేజంటు, బందరు

పి. పన్నుగం, B. A., సెక్రటరీ, మదరాసు.

కో-ఆపరేటివు ఉద్యమమున పనిచేయుచున్న ప్రముఖులు డైరెక్టర్లుగా నున్నారు.

అసెంబ్లీలో అధికారుల తీర్మానం

1 వ పేజీ తరువాయి

నిషేధ వుత్తర్వును జారీచేసి భంగం కలుగజేస్తున్నారని వ్యక్తమౌతోంది.

రైల్వేవారేం చేస్తారు?

యుద్ధరవాణా బాధ్యతకు సర్ ఎస్. వర్దాచారి గారు తమ డిపార్టుమెంటువారి పైభరిసిన్నూ మన్నుపట్టిస్తూ రాష్ట్ర ప్రభుత్వంవారు భారతరక్షణ నిబంధనలక్రింద అట్టి వుత్తర్వు జారీచేసినప్పుడు, దాన్ని అమలుజరపటం తప్పితే రైల్వేవారికి గత్యంతరం లేదన్నారు.

రైతు, కార్మికవుద్యమనాశనానికే

ఎన్. ఎం. జోషీగారు తీర్మానానికి అనుకూలంగా మాట్లాడుతూ రైతు వుద్యమాన్ని కార్మికోద్యమాన్ని నాశనం చెయ్యటానికి అసలు భారతరక్షణ నిబంధనల నిజోద్దేశ్యమని, చట్టం వచ్చీరావటంతోనే అస్సాంలోని నూనెగనులలోని కార్మికులపై ప్రయోగించారనీ చెప్పారు. అ. భా. కిసాన్ సభ ఎప్పుడూగూడా యుద్ధయత్నానికి సుముఖమేనని బాహాటంగా చెబుతోంది. అల్లాంటప్పుడు అటువంటి వుత్తర్వులు అమలుపరచి ప్రభుత్వం వారు తమ ముక్కును తామే కోసుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాధికారానికి మించినది

రాష్ట్రప్రభుత్వానికిచ్చిన అధికారాలకు మించి ఈ వుత్తర్వు చేయబడిందనీ, శాసన సభవారు గావించినచట్టాన్ని నిరంకుశంగా రద్దుచేస్తూ రాష్ట్రప్రభుత్వం వర్తించి నట్లయిందనీ సర్దార్ శాంతసింగ్ గారు చెప్పారు. న్యాయశాస్త్ర మీమాంస మాట అల్లా వుంచినా కేంద్ర ప్రభుత్వానికి ఏమైనా సిగ్గు, శరమూ వుంటే భారతరక్షణ నిబంధనలు ఏ ప్రయోజనాని కైతే వుద్దేశించబడినవో వాటికోసమే అమలు పరచేట్లు చూడటం వారి బిరి అని నొక్కి చెప్పారు.

రక్షణ కాదు శిక్ష

కె. ఎస్. గుప్తారావు కిసాన్ సభ సమావేశాన్ని ప్రభుత్వం నిషేధించ దలుచుకుంటే కిసాన్ సభను అక్రమసంఘమని ప్రకటించి వుండవచ్చునే అయితే అల్లాంటి ప్రయోజనాలకు [illegible] నిబంధనలు అమలుచేస్తూన్నారు. [illegible] రక్షణనిబంధన లనటంకన్న భారతరక్షణ నిబంధన లనటం వుత్తమం.

కొంచెమైనా ఇంగితజ్ఞానం వుండొద్దూ!

సర్ విఠల్‌చంద్రావర్ధన్ గారు న్యాయశాస్త్ర మీమాంసను న్యాయస్థానంవారికి వదలివేసినా, ప్రభుత్వంవారు కొంచెమైనా ఇంగితజ్ఞానాన్ని వుపయోగించవద్దా అని అడిగారు. 93 వ సెక్షను అమలులోవున్న రాష్ట్రాల సందర్భంలో ముఖ్యంగా రాష్ట్రాలకు కేంద్రానికి సంప్రదింపు వుండి తీరాలి. నిషేధ వుత్తర్వును జారీ చెయ్యడానికి పూర్వం కేంద్రప్రభుత్వాన్ని సంప్రదించటానికి రాష్ట్రప్రభుత్వానికి కావలసినంత వ్యవధి వుండేదని. బొంబాయి మిల్లు యజమానుల సంఘానికి నేను అధ్యక్షుడుగా వుంటున్నాను. నా స్వానుభవంలో చూస్తే రాష్ట్రప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి అంతగా సంప్రదింపు సహకారం గోచరం గావటంలేదు.

ఇంకా మించలేదు

శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ సభ్యుడుగా మాట్లాడుతున్నానంటూ ప్రభుత్వంవారింతటనైనా బుద్ధిని వుపయోగించి నిషేధపు టుత్తర్వును వుపసంహరించుకోవటం వుత్తమమనీ, రాష్ట్రప్రభుత్వానికి చెప్పి కేంద్ర ప్రభుత్వం సదరు వుత్తర్వును రద్దుచేయించటానికి ఇంకా మించిపోయింది లేదనీ చెప్పారు.

దొడ్డిదారి ఎందుకు?

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు మద్రాసు ప్రభుత్వంవారు గత మూడు నెలలలో మొదట త్రిరంగానికి, తరువాత చిదంబరానికి, ఆ తరువాత బెజవాడకు ప్రయాణాన్ని నిషేధిస్తూ మూడు వుత్తర్వులు జారీచేశారన్నారు. కిసాన్ సభను జరగకుండా చెయ్యాలంటే సభను నిషేధిస్తూ వుత్తర్వుచేసి రాజమార్గాన్ని త్రొక్కి యుండవచ్చు. అంతేగాని ఈ దొడ్డిదారిని పోవలసినగతి ఏమి?

ఇదే చాలు దద్దమ్మని చెప్పటానికి

మస్లిం లీగుపార్టీ డెప్యూటీలీడరు నవాబ్ జాదాలియాకత్ అలీఖాన్ గారు ఇవాళ జరిగిన చర్చలో ప్రభుత్వమంతా ఒక్కటుంగా పనిచేసేబదులు ఎవరికుంతో వారు తొక్కుతున్నటుగా బుజువైందనీ ఒక డిపార్టుమెంటువారు కేంచేస్తున్నారో రెండోవారికి అగోచరమనీ అన్నారు. ఇతర కారణాలమాట ఎల్లావున్నా ఇల్లాంటిసమయాల్లో ప్రభుత్వంవారి అసమర్థతవల్ల వాళ్లు పట్టిచేతగాని దద్దమ్మలని బుజువు అయింది. సభను ఈ కారణంపట్టైనా ప్రభుత్వం వారి అభిశంసనతీర్మానం తేవచ్చు. ప్రభుత్వం వారికి సభవారంటే భారతు లేకపోవచ్చు కదా ఏదోఒక సమాధానం చెప్పలేకపోతామా అనుకొని వుండవచ్చు. అదేగాక పోతే, ఈ ధన్యవాదితో ఎల్లా వ్యవహరించాలో, చేతగాక బోవచ్చు. హోంమెంబరు ఈ సమయం తానేమీ ఎరుగనన్నారు. అల్లాంటి సందర్భంలో ఈ సమయం లేపుగాని ఎల్లుండిగాని చెప్పిద్దామని అధ్యక్షులను వేడుకొనియుండవలసినది. తమలోపు వివరాలు తెలుసుకొనియుండవచ్చు, తెలిసినను, తంతి ఎరుగని తాతలనాటి కాలం మనుష్యుల్లా ప్రభుత్వంవారు కనిపిస్తున్నారు. విరామ తీర్మానం పుదయం 10½ గంటలకు అందుకున్నారు. ఇప్పుడు 4½ గంటలు అయింది. చెలిస్తోను చెడిపోతే తప్ప మద్రాసుప్రభుత్వంవారిని విషయమేమిటని అడగటానికి బోలెడంత వ్యవధి వుండేది. అయినా హోంమెంబరు ఏమీయెరుగక బోతిరు. ఒకవంక బిహార్‌లోని పరిస్థితినిగూర్చి అధికారుల వివరణాన్ని తెలుపుదున్నారు రెండోవాక్యంలో తాను చెప్పినమాటలను తానే తిరస్కరిస్తూన్నారు. జిల్లా అన్నివూరులనుంచీ 50,000 మంది [illegible] కుంటున్నారు. 500 మంది ప్రతినిధులు వస్తారనుకుంటున్నారు. ప్రతినిధులువచ్చి, బారిమాపించేవారా? సేనగాని సభ జయప్రదంగా జరిగినట్లు గాదని హోంమెంబరుకు తెలుసు. 100 మందికౌను. అయ్యినుంది ప్రతినిధులు బెజవాడకు 30 మైళ్లలోపలకూ వచ్చినా రైళ్లల్లో తావుండదని గట్టిగా చెప్పగలిగారా. అంతదూరంవచ్చి ఈ 30 మైళ్లు ప్రయాణంచేస్తే రైళ్లు విరిగిపోతాయా? ప్రభుత్వంవారివాదం చాలా ఓటిగా, గట్టిపేలకంగావుంది.

హోంమెంబరు సమర్థన

హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్స్‌వెల్ గారు చర్చకు సమాధానంగా ఇల్లా చెప్పారు:— ఈ చర్చలో కొందరు సభ్యులకు శాస్త్రు మీమాంస వచ్చింది. కొన్ని తెరహాల వ్యక్తులను రైళ్లల్లో ప్రయాణం చెయ్యొద్దనివారని వుత్తర్వు చెయ్యటానికి రాష్ట్రప్రభుత్వానికి వుంది అధికారం కేంద్రప్రభుత్వానికి వుంది. అంటుకోగాలున్న చోటునకుగాని, అక్రమ సమావేశం జరుపనున్న చోటుకుగాని బహుసంఖ్యాకజనం చేరకుండా చెయ్యటానికి రాష్ట్రప్రభుత్వాలకు అధికారం యివ్వబడింది. కేంద్రప్రభుత్వానికి సంబంధించిన విషయంలో రాష్ట్రప్రభుత్వంవా రెందుకు సంప్రదించకోవాలని శంకచేసినవారి కదనా సమాధానం. అసలు అల్లాంటి వుత్తర్వు బయటి జారీచేశా రనుకుంటాం. అదిగా కేంద్రప్రభుత్వానికి సంబంధించినది కాదు. మామూలు జనాన్ని ప్రయాణంచెయ్యకపోవటం ఆ వుత్తర్వు తాత్పర్యంకాదు గదా. ఒక నిర్ణీత ప్రదేశానికి ఒకతరహా ప్రయోజనాన్ని వుద్దేశించి ప్రయాణంచే వారని మాత్రం రైలు ఎక్కనివ్వవద్దని మాత్రమే వుత్తర్వు వుద్దేశం. కిసాన్ సభా సంకల్పం పరమైందనీ, దానితో జోక్యం కలుగచేసుకోవటం అధికార దుర్వినియోగమే నని కొందరు సభ్యులు ఆక్షేపించారు. ఈ వుత్తర్వుల్ల సమావేశానికి ఆటంకం ఎందుకురావాలి? అయితే సభకు మద్రాసుప్రభుత్వం అనుమతి నిస్తారో లేదో నాకు తెలియదు.

సమావేశ కర్త పి. సి. జోషీగారు నా కొక జాబు వ్రాశారు, దానివల్ల 50,000 రైతులు అక్కడకూడటానికి ఏర్పాట్లు చేస్తున్నారనీ, వాళ్లంతా రెండెడ్లబళ్లమీద ప్రయాణంచేసి వస్తారనీ, బయటినుంచి 500 ప్రతినిధులకు మించిరారని తెలుస్తోంది. రాష్ట్రప్రభుత్వం నిషేధపు టుత్తర్వును జారీచేసిందే అనండి. దాని ఫలితంగా 500 మంది ప్రతినిధులూ రాకపోవచ్చు. 50 వేలమంది రైతులూ నిషేధంగా రావచ్చునే.

స్థానికపరిస్థితులు ఫలానివిధంగా వున్నాయని నాకు కొంత తెలియవచ్చింది. వాటివల్ల మద్రాసు ప్రభుత్వంవా రట్టి వుత్తర్వును జారీచేసి వుండవచ్చు. అ. భా. కిసాన్ సభ కమ్యూనిస్టు నాయకత్వాన నడుస్తోంది. దానికి ప్రతిగా ప్రొ॥ రంగాగారి ఆధ్వర్యాన నడుస్తూన్న కిసాన్ సభగూడా బెజవాడలో జరపటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ రెండు మతాలవారికి లగవులు కొత్తకాదు. ఈమధ్యన జనవరి 12 వ తేదీనే బెజవాడలో కమ్యూనిస్టులూ, ప్రజలూ కొట్టుకున్నారు.

వాళ్ల వార్షిక సమావేశం క్రమంగా జరిగిపోయేట్లు నడపటానికి ఆంధ్ర కమ్యూనిస్టులు కొన్నాళ్లుగా కొందరు వాలంటీర్లకు తర్ఫీదు నిస్తున్నారని వింటున్నాం. వాళ్ల చేతుల్లో లాఠీలుంటాయి. ఇల్లా ప్రత్యర్థి సంస్థలను సమావేశాలు సాగించనిస్తే అని సాంతం శాంతంగా జరగకపోవచ్చు. ఈ రెండు పార్టీలవారికీ కొట్లాట జరగకుండా చూడాలనుకున్న పుక్కట్ అల్లాంటివుత్తర్వును మద్రాసు ప్రభుత్వం జారీచెయ్యటం ఎంతో యుక్తమనటానికి సందేహంలేదు. ప్రత్యర్థిసంస్థలు తలపడకుండా చెయ్యాలనుకున్న పుక్కట్ కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండానే రాష్ట్ర ప్రభుత్వం వుత్తర్వులుచేసే సమయాలవల్లనే అంతే బరద్ధంగానీ విపరీతంగానీ ఏమీలేదు. వారిచ్చిన వుత్తర్వుచాలా సక్రమంగావుంది. సభను రేపటికి చాయిదా వేశారు.

12 వ ఆంధ్రనాటక కళాపరిషత్తు

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 27:

ఆంధ్రనాటక కళాపరిషత్తు ద్వాదశసమావేశములు నిన్న సాయంకాలము మినర్వా హాలునందు వుయ్యూరు సమీపరాజాగారి అధ్యక్షతను జరిగెను.

ప్రథమమున తణుకు నివాసులు అవాడి సోదరులలో నొకరగు శ్రీ నందూరి నరసింహదాస్యుల గారు, శ్రీ తెప్పల పల్లి కృష్ణశాస్త్రిగారి భావగీతాలు పాడి సభికుల రంజింపజేసిరి.

తరువాత రాజమండ్రి శర్మనర్తనశాల వారిచే భరతనాట్యప్రదర్శనము చేయబడెను. ఈ ప్రదర్శనములలో పూజానృత్యము, నటరాజ ప్రార్థన, రాసక్రీడ, అష్టపదులు, శ్రీ కసిరికొండల వెంకట్రావుగారి వరహాల రాజ అను జానపదులు "కోకిలలు" అనే భావగీతము, గోపిక, కృష్ణదశావతారములు నృత్య సహితముగా జరుపబడెను. ఇందులో ముఖ్యముగా, నృత్య అభినయములలో శ్రీ జగన్నాథ శర్మగారు చూపిన కౌశలమును, గోపికపాత్ర ధరించిన బాలికయు సభికుల రంజింపజేసిరి. శర్మ నర్తనశాలవారికి రజతపాత్రను పరిమత్తువారును, సరస్వతీ క్లబ్బువారు గోపికపాత్ర ధరించిన బాలికకు మెడల్సును నిచ్చి సన్మానించిరి. తరువాత శ్రీ పి. తమ్మేశ్వరరావుగారు (భీమవరం) కార్మికపాత్ర ధరించి గుప్తితిలోయుండి హంతకుడుగా మారిన వృత్తాన్తమును ప్రదర్శించిరి. గత రాత్రి చల్లపల్లి శ్రీమంత్ క్లబ్బువారిచే "తిష్యారోకణ" అను నాటకము ప్రదర్శించబడెను.

పరిషత్తుల నిర్మాణము

బందరులోని భాస్కరపురములో ప్రత్యేకముగా అచ్చటి పౌరులకును, పట్టణములోని ఆ పురమునకు సమీపస్థులకు భాస్కరపురములో 1200 గజముల స్థలమున్నూ 1200/- లను విరాళమును పరిషత్తుల నిర్మించుటకు, భాస్కరపురము యొక్క అగ్రహారదారులను శ్రీ కావరాజుగడ్డ మృత్యుంజయరావుగారు (తహసీల్దారు) వారి పినతండ్రిగారను లేటు కామేశ్వరరావుగారి కుమార్తె వారి తండ్రిగారి స్మారకార్థము మునిసిపాలిటీకి నిచ్చుటకు ఏర్పాటు చేయగా, మునిసిపల్ కౌన్సిలువారు విరాళములను స్వీకరించిరి శ్రీ మృత్యుంజయరావుగారు వారి సోదరులకు భాస్కరపురవాసులు అనేక కృతజ్ఞతా వందనము లర్పించిరి.

లక్షకోటి ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన జేపిమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్లకవరుపంపుటకు రు 1/12/- పంపిన ఫలితం సెలవారీ రు 2.

పండిత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

నవయౌవనము

ధారుణుపుష్టి, కామశక్తి రమణవిలాసిని యుక్తసేవనమందు నిర్వహణను వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. వెల్ రు. 1. మదనమంజరీఫార్మసీ, 184, వైవాలవారు, మద్రాసు.
ఏలూరు:—రాజా మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: ఈశ్వరరావు అండ్ కం., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—రాంజీ ప్రేడింగు కంపెని.
కొడికొండ:—సిద్ధిపు డాక్టర్, పాలకొలువారు.
బళ్లారి:—ఇ. యస్. కృష్ణమూర్తి, కర్నూలువారు.
తిరుపతి:—త్రిలింగ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ
ఉరవకొండ:—గట్టు వారాయణప్ప అండ్ సన్సు.

మీ కేశములను కాపాడుకునే సాధనము

మీ కేశాలను కాపాడుకునే సాధనం మీ చేతుల్లోనే వున్నది...అది ఎంతో సులభం, మీ కేశ సౌందర్యాన్ని కాపాడుకొనేటందుకు యెంతో సహాయకారిగా నుండును.

... ఒక్క సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు) అంతపని చేస్తుంది...మరపునకురాదు...దాని అపూర్వమైన సువాసన దాని పేరు వలెనే మనోహరంగా వుంటుంది. ప్రతిచోట అమ్మబడును.

సోల్ యేజంట్లు:
ఆల్ ఇండియా డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2 No. B

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 29:—

వేరుసెనగ: (531 పౌ॥ కా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినవస్తువు. దిగొ తమరకం 72-0-0 టు 72-10-0 వేరుసెనగ మానె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సు పెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 175-8-0 పెంకాయమానె 38 పౌనండ్ల 1 కి 19-8-9: కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరదాదేవి 95-0-0. 105-0-0: ఆముదము (సర్ దిలెవరి) ఎక్సు పెల్లదు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 210-0-0.
దర్శెకర: కాన్పూరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: నవరసు 1-కి (దోసు దర) రు. 49-2-6: నవరసు 1 కి (బిల్లరదర) 49-3-6: పెట్లా బంగారు తులం 71-5-6: గోల్డు సూసాకు 1 కి 70-14-0: పీసువెండి తులము 100 కి (రెడి) 127-0-0: తులంవెండి 1 కి 1-4-6

లోహపు మార్కెటు: ఇనుము పట్టుపలకలు 1" చ. 1-10-0: 2" నుంచి 3" పౌను 1 కి 1-0-0: 3" నుంచి 6" పౌను 1-0 0: ఇనుము కొయ్య చుట్టపలకలు పిరింగు 1 కి 2-12-0: 4-8-0 చేలపంపులు నెం. 2 36-0-0 ఇంగ్లీషు. చేలపంపులు ఇండియను రకము 28-0-0: గొట్టపూపుల చుట్టలు 1¾" 1¼" 12-0-0. బ్రాసులు ఇత్తడిపూపులు ⅜" 2-0-0. బ్రాసులు ఇత్తడిపూపులు ¾" 2-12-0 యం. యస్. ఉక్కు ఇనుపపట్టలు (హూప్రైన్ చెబులు) 25-0-0. 48-0-0: ఉక్కు [illegible] పట్టలు 60-0-0. యం. యస్. లాంటు రేకులు ½" 25-0-0. ¾" 20 నుంచి 25 ½" 20 నుంచి 25: ఉక్కురేకులు 4"×2"×2" 13 రేకులపట్టి 50-0-0: మలాయి రేకు 26 బి.డబ్ల్యు.జి. 60-0-0. 24 బి.డబ్ల్యు.జి. 45-0-0. 22 బి.డబ్ల్యు.జి. 55-0-0: మలాయి తగిలు 16 నుంచి 18 వరకు 200-0-0. మలాయి తగిలు 20 నుంచి 22 వరకు 300-0-0. 350-0-0: యం. యస్. అర్ధగుండ్రపు మేరలు 1 పౌ ¾" 1-4-0. ½" పైన 1-0-0: ఇత్తడి నుంచ్రని దట్టలు ¾" నుంచి ¾" 2-13-0 యల్. యస్. ½" పైన 2-14-0.

బొంబాయి ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 29:—

బొంబాయి బుల్లియనుమార్కెటు [illegible] సూచనబడినది.

ఔరిలా ప్రత్తి నిన్నపొయినదరం	నేటిదరబాట్టాలు	
మార్చివాయిదా	465-8	457-8
మే	461-0	456-0
జూలై	461-8-0	456-8

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 28:—

న్యూయార్కు ప్రత్తి: మార్చి 20.84/20.84: మే 20.42/20.43: జూలై 19.88/19.88: అక్టోబరు 19.41/19.41: డిసెంబరు 19.23 19.23: జనవరి 19.16/19.16 లివర్పూలు 21.40 మార్చి (గరిష్టదర) 20-85 (కనిష్టదర) 20-80

ఫ్యాక్టరీ – "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు — రిజిస్టర్డు

సెం. 61228 రు — సెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 — జేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు జేసరిసైజు
కమలం 1-కి రు. 1-4 — కమలం 1-కి రు. 1

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపావయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

కుష్ఠు గ్యారంటీ చికిత్స
రెడ్డి అండ్ కో.,
గోపాలపురం, పో॥ గోదావరి.

సరాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.